


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

# కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 13 జూలై 2025 13 పేజీలు





# కొత్త స్కూళ్లకు రూల్స్..
# పాత స్కూళ్లకు 'నో' రూల్స్..

- కఠిన నిబంధనలతో కొత్త స్కూళ్లపై విద్యా శాఖ కొరడా
- పాత స్కూళ్లు నియమ, నిబంధనలు పాటించడం లేదని ఆరోపణలు
- అధికారులు తీరుపై విమర్శలు
- క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేపట్టాలని కోరుతున్న విద్యా వేత్తలు
- కలెక్టర్ జోక్యం కోరుతున్న నూతన ప్రైవేటు పాఠశాల నిర్వాహకులు

2లో

**సూర్య, వేములవాడ:**

రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యాశాఖ వ్యవహారం తీవ్ర విమర్శలకు గురవుతోంది. పాతికేళ్లుగా కనీస వసతులు లేకుండా, విద్యా వ్యాపారంగా నడుస్తున్న పాత పాఠశాలల పట్ల అధికారులు క్షమాశీలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీనికి విరుద్ధంగా, నూతనం గా పాఠశాలలు ప్రారంభించాలనుకునే వారికి కఠిన నిబంధనలు విధించి అడ్డంకులు సృష్టిస్తు న్నారని కొత్త నిర్వాహకులు ఆరోపిస్తున్నారు. పాత స్కూళ్లపై చర్యలు కరువు పాత పాఠశాలల్లో మూత్రశాలలు, మరుగుదొడ్లు, ల్యాబ్, లైబ్రరీ, ఆట స్థలం వంటి మౌలిక వసతులు లేవని, పర్మిషన్ లేకుండా దశాబ్ద కాలంగా నడుస్తున్నా వాటిపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవ డం లేదని నూతన స్కూల్ నిర్వాహకులు చెబుతు న్నారు. కొందరు పాత స్కూల్ యాజమాన్యాలే ట్రస్మా అసోసియేషన్‌లో సభ్యులుగా ఉండి, కొత్త పాఠశాలలను లక్ష్యంగా చేసుకుని జిల్లా విద్యా శాఖపై ఒత్తిడి తెస్తున్నారని తెలుస్తోంది.

## ఆధునిక మౌలిక సదుపాయాలతో పోలీస్ శాఖ మరింత పటిష్టం

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గీతే. **సూర్య వీర్నపల్లి** (వివరాలు 2లో)



## నైతిక విలువలు కాపాడుతూ నాణ్యమైన విద్యను అందించాలి

- ప్రైవేటు రంగంలో సమాజ సేవ ఎంతో అవసరం
- విద్యార్థులు లక్ష్యం దిశగా ముందుకు సాగాలి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

విద్యాలయాలు నైతిక విలువలు కాపాడుతూ నాణ్యమైన విద్యను అందించాలని, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు సమాజానికి ఉపయోగపడేలా పలు సేవలు చేసేందుకు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. తీగలగుట్టపల్లి లోని మహాలక్ష్మి కన్వెన్షన్ లో పారమిత విద్యాసంస్థల ఆధ్వర్యంలో స్కూల్ లీడర్ షిప్ కాన్ఫరెన్స్ జరిగింది. (మిగతా 2లో)

## ఏసీబీ వలలో మరో అవినీతి చేప

- అడ్డంగా దొరుకుతున్న తీరు మారని వైనం.
- అసలు కాల్వ శ్రీరాంపూర్‌లో ఏం జరుగుతుంది.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

ఏసీబీ వలలో కాల్వ శ్రీరాంపూర్ మండలంలో వివిధ శాఖల్లో పని చేస్తున్న అవినీతి అధికారులు చిక్కుతూనే ఉన్నారు. తాజాగా కాల్వ శ్రీరాంపూర్ మండలంలో పంచాయతీరాజ్ ఏఈ జగదీష్ బాబు కాంట్రాక్టర్ వద్ద రూ 90 వేలు లంచం తీసుకుంటుండగా మాటు వేసి పట్టుకున్న సంఘటన జిల్లాలో సంచలనం సృష్టించింది. ఇటీవల రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న అధికారి ఏసీబీకి చిక్కిన వైనం మండల ప్రజలు మరిచిపోక ముందే మళ్లీ పిఆర్ఏఈగా పనిచేస్తున్న జగదీష్ బాబు ఏసీబీ అధికారులకు చిక్కడంతో శ్రీరాంపూర్ మండల అధికారుల తీరు మారడం లేదని,అసలు కాల్వ శ్రీరాంపూర్ లో ఏం జరుగుతుందని ప్రజలు చర్చించుకుంటున్నారు.



### - తీరు మారని అధికారులు....

మండలంలో గతంలో ఎంతో మంది ఏసీబీకి చిక్కినా కాల్వ శ్రీరాంపూర్ మండలంలో పని చేసే అధికారుల తీరు మాత్రం మారడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఎన్నిసార్లు పట్టుబడినామారని తీరు.ఏసీబీ వలలో గత కొన్నేళ్లుగా రెవెన్యూ అధికారులు పట్టుబడుతూనే ఉన్నారు. అయినా అది గమనించనీ ఉద్యోగులలో అవినీతి ఏమాత్రం తగ్గడం లేదు. (మిగతా 2లో)

# కొత్త స్కూళ్లకు రూల్స్.. పాత స్కూళ్లకు 'నో' రూల్స్..

**సూర్య, వేములవాడ:**
ఈ ఏడాది జిల్లాలో సుమారు 10 కొత్త విద్యాసంస్థలు ప్రారంభ అనుమతి కోసం దరఖాస్తు చేసుకోగా, అధికారులు ఎన్ఓసిలతో పాటు అదనంగా పత్రా లు కోరుతూ ప్రక్రియను జాప్యం చేస్తున్నారని సమాచారం. జీవో నెం.1 ప్రకారం అవసరమైన వసతులు కల్పించిన స్కూళ్లకే అనుమతులు ఇవ్వా లనే నిబంధనలు ఉన్నప్పటికీ, అవే నిబంధనలు పాత విద్యాసంస్థలకు వర్తించకపోవడం ఆశ్చర్య కరమని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో పలు నెలలుగా జిల్లా విద్యాధికారి (డీఈఓ) పదవిని ఇన్‌చార్జ్ అధికా రులు నిర్వహిస్తున్నారని, వారికి పదవులు అప్పగించడం వలన సమస్య లు ముదురుతున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి.

**- క్షేత్రస్థాయి తనిఖీలు చేపట్టాలి**
కొత్తగా పాఠశాలలు ప్రారంభించాలనుకునే నిర్వాహకులు తమ వసతులు సరిపోకపోతే తామే మూసేస్తామని స్పష్టం చేస్తున్నారు. పాత స్కూళ్లపై క్షేత్రస్థాయి తనిఖీలు జరిపి నిబంధనలు పాటిస్తున్నాయో లేదో చూసే బాధ్యత అధికారులు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. కొన్ని పాఠశాలలు ఆసుపత్రుల మధ్యలో, మరికొన్ని వైన్ షాపుల పక్కన, ఇంకొక స్కూలు ట్రాన్స్‌ఫార్మర్ పక్కన, చీకటి గదుల్లో నడుస్తున్నాయని, ఎలాంటి సేఫ్టీ ప్రమాణాలు పాటించడం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రతి పాఠశాలలో విశాలమైన ప్లే గ్రౌండ్, ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు తరగతి గదికి డోర్లు, అగ్నిమాపక పరికరాలు ఉండాలని, అయితే పాత ప్రైవేటు విద్యాలయాల్లో ఈ ప్రమాణాలు పాటించడం లేదని ఆరోపణలు ఉన్నాయి. ప్రతి ప్రైవేటు పాఠశాలను క్షుణ్ణంగా పర్యవేక్షించి తనిఖీలను చేయాలని కోరుతున్నారు. ఈ పరిస్థితులపై జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలని, విద్యా వ్యవస్థలో పారదర్శకత కోసమే ఈ పోరాటమని నూతన పాఠశాలల నిర్వాహకులు స్పష్టం చేస్తున్నారు.

# నైతిక విలువలు కాపాడుతూ నాణ్యమైన విద్యను అందించాలి



***(మొదటి పేజీ తరువాయి)***మేనేజింగ్ ది చేంజ్ ఇన్ ఎడ్యుకేషన్ అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతోపాటు ఆటలు,. విజ్ఞానం సాహిత్యం వంటి ఎన్నో అంశాలతో కూడిన సమగ్ర విద్యను అందిస్తున్నారని, అయితే సమాజ సేవ కూడా ఎంతో అవసరమని అన్నారు. కరీంనగర్ జిల్లాలో ప్రైవేటు, ప్రభుత్వ భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మేలు చేయాలని సంకల్పించామని తెలిపారు. ప్రభుత్వ ప్రైవేటు ఎంఓయూ లో భాగంగా ప్రైవేట్ పాఠశాలలతో ఒప్పందం చేసుకొని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టెడ్ ఎడ్, క్రీడలు, కంప్యూటర్ స్విమ్మింగ్ తదితర రంగాలలో శిక్షణ ఇప్పిస్తున్నామని తెలిపారు. ఇందుకు ముందుకు వచ్చిన జిల్లాలోని చాలా ప్రైవేట్ పాఠశాలలు తమ సేవా నిరతిని చాటుకున్నాయని అన్నారు. అనేకమంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా, విజయవంతంగా శిక్షణను అందించాలని తెలిపారు. గతంలో ప్రభుత్వ పాఠశాలను మధ్యాహ్న భోజన భోజన పథకంగా మాత్రమే భావించే వాళ్ళని, ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య ప్రధాన కర్తవ్యంగా మారిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్నో రకాల సౌకర్యాలను సమకూర్చి ప్రభుత్వ విద్యార్థులను ఉన్నత స్థానంలో నిలిపేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. నిష్ణాతులైన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో బోధన అందిస్తున్నారని గుర్తు చేశారు. ఇది విద్యారంగంలో సంభవించిన గొప్ప మార్పు అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు ఏవైనా నైతిక విలువలను కాపాడుతూ నాణ్యమైన విద్యను అందించాలని అన్నారు. జీవితంలో ప్రతి ఒక్కరూ ఎంతోమంది విజేతలను చూసి ఉంటారని, కానీ ఆ విజయం వెనక ఎంతో కృషి పట్టుదల ఉంటుందని అన్నారు. విద్యార్థులు కూడా ఏ పాఠశాలల్లో చదివినా ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని ఆ గమ్యం చేరుకునేలా పట్టుదల, ఏకాగ్రతతో చదవాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ అందులో పాఠశాల విద్యార్థులు ఆలపించిన గేయాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల చైర్మన్ ప్రసాదరావు, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం బాధ్యులు మధుసూదన్ రావు, యాదగిరి శేఖర్ రావు, యాదగిరి, జిల్లా బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ టి.ఎస్.వి రమణ, ప్రొఫెసర్లు రాజా రామ్ శర్మ, డాక్టర్ విద్య పాల్గొన్నారు.

# ఆధునిక మౌలిక సదుపాయాలతో పోలీస్ శాఖ మరింత పటిష్టం

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల ప్రజల భద్రత,శాంతి భద్రతల పరిరక్షణను మరింత బలోపేతం చేయడానికి నూతనంగా ఏర్పాటు చేసిన వీర్నపల్లి పోలీస్ స్టేషన్ భవన కోసం రెవెన్యూశాఖ నుండి పోలీస్ శాఖకు స్థలం కేటాయించగా అట్టి స్థలంలోభూమి పూజ కార్యకమనికి ముఖ్య అతిథులుగా హాజరైన ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గీతే. ఈసందర్భంగాకలెక్టర్ మాట్లాడుతూ. వీర్నపల్లి లో రెండు ఎకరాలలో నూతన పోలీస్ స్టేషన్ భవనం కోసం రెవెన్యూశాఖ నుండి పోలీస్ శాఖకు కేటాయించడం జరిగిందని తెలిపారు. జిల్లా కేంద్రానికి దూరంగా ఉన్న ప్రాంతం వీర్నపల్లి అని, ఈప్రాంతాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయడం యంత్రాంగం భాధ్యత అని అన్నారు. పేద ప్రజలకు న్యాయం చేకూర్చేలా పోలీసులు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని కోరారు. ఎస్పీ మాట్లాడుతూ.. ఆధునిక సాంకేతికతను వినియోగించుకోని ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో పోలీసు శాఖ ముందంజలో ఉందన్నారు. పోలీసు వ్యవస్థలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తూ మెరుగైన భద్రత వ్యవస్థను నెలకొల్పడం జరుగుతుందని,శాంతి భద్రతల ఎక్కడ అదుపులో ఉంటాయో అక్కడ అభివృద్ధి సాధ్యమని జిల్లా ఎస్పీ అన్నారు శాంతిభద్రతలను పర్యవేక్షించడంలో భాగస్వామ్యమై ప్రజలకు మరింత రక్షణగా ఉంటూ వీర్నపల్లి మండల ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయాలనే ఉద్దేశ్యంతో మండల కేంద్రంలో నూతన హంగులతో పోలీస్ స్టేషన్ భవనం కోసం రెవెన్యూశాఖ నుండి పోలీస్ శాఖకు కేటాయించిన స్థలంలో భూమి పూజ చేసుకోవడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రీశైలం నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి, సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ లు లక్ష్మణ్,రమాకాంత్, ఎల్లగౌడ్, రాహుల్ రెడ్డి,ఏఎంసీ చైర్మెన్ రాములు నాయక్, సెస్ డైరెక్టర్ మల్లేశం,ప్రజాప్రతినిధులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జ్యువెలర్స్‌లో దొంగల బీభత్సం

## - ఏడు లక్షల సొత్తు చోరీ

**సూర్య జమ్మికుంట**
జమ్మికుంట పట్టణంలో ప్రతినిత్యం రద్దీగా ఉండే బస్టాండ్ సమీపంలో గల జ్యువెలరీ షాప్‌లో దొంగలు బీభత్సం సృష్టించి అందిన కాడికి దొంగిలించారు. శుక్రవారం రాత్రిజమ్మికుంట బస్ స్టాండ్‌కు సమీపంలో ఉన్న బ్రాండ్ కళ్యాణ్ జువెలర్స్ షట్టర్ తాళాలు పగలగొట్టి అందులో విలువైన వెండి ఆభరణాలతో పాటు రెండున్నర తులాల బంగారాన్ని దొంగలు దోచుకుని వెళ్లారు. దాదాపు వాటి విలువ 7 లక్షల రూపాయలు ఉంటుందని బాధితులు తెలిపారు. బ్రాండ్ కళ్యాణ్ జువెలర్స్ షాప్ లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనిచేయడం లేదు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని క్లూస్ టీమ్ తో విచారణ చేస్తున్నారు. గతంలో మండలంలోని పలు గ్రామాలలో దొంగతనాలు జరుగుతున్నప్పటికీ పోలీసులు సరైన గస్తీ నిర్వహించకపోవడం వల్లనే దొంగతనాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనా ప్రతినిత్యం రద్దీగా ఉండే ప్రధాన రహదారిపై ఉన్న ఓ జ్యువెలరీ షాపులో దొంగతనం జరగడం పట్ల పట్టణ ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.



# ఏసీబీ వలలో మరో అవినీతి చేప

**(మొదటి పేజీ తరువాయి)**

**- కాల్వ శ్రీరాంపూర్ లోనే అధికం.**
అధికారుల వేధింపులు తాళలేక రైతులు గతంలో కాల్వ శ్రీరాంపూర్ మండల తహసిల్దార్ పనిచేసిన రాజ వీరు, జాహిద్ పాష, మండల వ్యవసాయ అధికారి,పెద్దరాతుపల్లి, వెన్నంపల్లి ,కాల్వ శ్రీరాంపూర్ లో పని చేసిన వీఆర్వోలు కొమురయ్య. ఫజీందర్రావు. రామారావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ తిరుపతి, ధరణీ కంప్యూటర్ ఆపరేటర్ కుమార్ తో పాటు ఇలా ఎంతో మంది ఏసీబీకి చిక్కిన వారేకావడం గమనార్హం. కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని అధికారులు అధికంగా అవినీతి నిరోధక శాఖకు చిక్కడం ఏంటని ప్రశ్నార్థకం.

**- మరోసారి పట్టుబడిన అధికారి.**
కాల్వ శ్రీరాంపూర్ మండలంలో పంచాయతీరాజ్ శాఖలో ఏఈగా పని చేస్తున్న జగదీష్ బాబు శనివారం కాంట్రాక్టర్ వద్ద 90 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు.

# చెడు వ్యసనాలకు బానిసై దొంగగా మారిన యువకుడు

## అరెస్ట్ చేసిన రిమాండ్ కు తరలించిన పోలీసులు

**సూర్య, చొప్పదండి**



ఆన్లైన్ గేమ్స్ ఆడుతూ చెడు వ్యసనాలకు బానిసై డబ్బుల లేక దొంగగా మారాడు ఓ యువకుడు. చొప్పదండి ఎస్ ఐ పి. నరేష్ రెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం చొప్పదండి మండలం రాగంపేటకు చెందిన కొలిపాక మధు కుమార్ అనే యువకుడు వివిధ రకాల చెడు వ్యసనాలకు బానిసయ్యాడు. డబ్బు సరిపోకపోవడంతో ఈజీగా డబ్బు సంపాదించాలనే కోరికతో ఆన్లైన్ లో బెట్టింగ్ యాప్స్ వాడడం మొదలు పెట్టాడు. డబ్బు సరిపోకపోవడంతో దొంగతనం చేయాలని అనుకుని రాగంపేట గ్రామానికి చెందిన కొమురయ్య ఇంటిలో జూలై 8న పట్టపగలు ఇంటిలో ఎవరు లేని సమయంలో చొరబడ్డాడు. తాళం వేసి ఉన్న బీరువాను పగలగొట్టి అందులో ఉన్న ఒక తులం బంగారం, 22 వేల రూపాయల నగదు ఎత్తుకెల్లాడు. కొమురయ్య పోలీస్ లకు ఫిర్యాదు చేయగా చొప్పదండి ఎస్ఐ నరేష్ రెడ్డి తమ సిబ్బంది తో దర్యాప్తు మొదలు పెటారు. సీసీ కెమెరాల ద్వారా మధుకుమార్ ను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు నుండి బంగారం, డబ్బులు రికవరీ చేసి శనివారం రిమాండ్ కు తరలించారు. చోరీ కేసులో చాకచక్యంగా వ్యవహరించి నిందితున్ని పట్టుకున్న ఎస్ ఐ నరేష్ రెడ్డిని, ఏఎస్ఐ సమ్మయ్య, అనిల్ కుమార్, బి. శ్రీధర్, ఎండీ ఖలీఫా లను సీఐ ప్రదీప్ కుమార్ అభినందించారు.

# ఇసుక అక్రమ రవాణాపై పోలీసులు కేసు నమోదు

**సూర్య కరీంనగర్**



గొల్లపల్లి గ్రామ శివారులోని వాగులో నుంచి ఎలాంటి అనుమతి లేకుండా ట్రాక్టర్లలో ఇసుక రవాణా చేస్తున్న ఇద్దరిని కరీంనగర్ రూరల్ పోలీసులు పట్టుకున్నారు. అదుపులోకి తీసుకున్న వారిలో ఎలవేణి అనిల్ (30), బోనగిరి శ్రీధర్ (31) ఉన్నారు. వారి ట్రాక్టర్లు సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఇదే మండలానికి చెందిన కోటగిరి శ్రీనివాస్ గౌడ్‌ను గతంలో ఇసుక అక్రమ రవాణాపై పట్టుకుని, గౌరవ తహసీల్దార్ సమక్షంలో పూచికత్తు పై బైండ్ ఓవర్ చేశారు. మరల చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే రూ.1 లక్ష జరిమానా లేదా 6 నెలల జైలు శిక్ష ఎదురవుతుందని కరీంనగర్ రూరల్ సీఐ ఏ నిరంజన్ రెడ్డి హెచ్చరించారు.

# మరుగుదొడ్ల నిర్మాణానికి మూడు గ్రామాలు ఎంపిక

**- ఎంపీడీవో బీమా జయశీల**

**.సూర్య బోయినపల్లి..**



బోయినిపల్లి మండలం నకు ఎస్ బి ఎం జిల్లా కోఆర్డినేటర్ సురేష్ తో కేంద్ర బృందం సభ్యులు అనూష శిరీషలు స్వచ్ఛ సర్వేక్షన్ టీం కేంద్ర బృందం నుండి అధికారులు మండలంలో మూడు గ్రామలు కోరేం, రామన్న పేట, స్తంభంపల్లి గ్రామాలను ఎంపిక చేశారు .మరుగుదొడ్ల నిర్మాణము దాని యొక్క వాడకము పాఠశాలలోనీ కమ్యూనిటీ టాయిలెట్స్ నిర్వహణ వాడకము అదే విధంగా పాఠశాలలో వినియోగిస్తున్న ఇంకుడు గుంతల నిర్మాణము ాటి పని తీరు పాఠశాలలో గ్రే వాటర్ మేనేజ్మెంట్ లో భాగంగా కిచెన్ గార్డెన్ పని తీరు అలాగే అంగన్వాడి కేంద్రములు ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రము నిర్వహణ గ్రామంలో డ్రైన్ ఎండ్ పాయింట్ లో వినియోగిస్తున్న ఇంకుడు గుంతల నిర్మాణము పని తీరును పరిశీలించినారు. డ్రైనేజీ ఇతర పనులకు పరిశీలించి సంతృప్తి చెందినారు. ఇట్టి కార్యక్రమంలో ఎంపీడీవో బీమ జయశీల , మండల పంచాయతీ అధికారి ఏ శ్రీధర్ , ఆయా గ్రామల పంచాయతి కార్యదర్శి లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

ఆదివారం 13 జూలై 2025 3


## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఇసుక కొరత లేదు

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**- జిల్లెల్లలో 26 ఇందిరమ్మ ఇండ్ల పత్రాల పంపిణీ**

**సూర్య తంగళ్ళపల్లి**

తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన 26 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు ఎంపీడీఓ కార్యాలయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. లబ్దిదారులు వారికి కేటాయించిన ఇండ్లలోకి వెంటనే వెళ్ళాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా జరిగిందని పేర్కొన్నారు. పైలట్ ప్రాజెక్టులో భాగంగా రాళ్లపేట గ్రామంలో నిర్మిస్తున్న ఇండ్లు తుది దశకు చేరుకున్నాయని వెల్లడించారు మండలంలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై పీడీ హౌసింగ్, ఎంపీడీఓను అభినందించారు.మట్టి కోసం



లబ్దిదారులు ఆందోళన చెందుతున్నారని తమ దృష్టికి వచ్చిందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు తమ గ్రామంలోని చెరువు, తమకు సంబంధించిన పొలంలో ఉన్న మట్టిని వినియోగించుకునేందుకు గ్రామ పంచాయితీ కార్యదర్శి ద్వారా తహశీల్దార్ కు తెలిపితే ఆయన అనుమతి తీసుకున్న తర్వాత ఆ మట్టిని గృహ నిర్మాణ అవసరాలకు వినియోగించుకునేందుకు అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కెకె. మహేందర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వెలుముల స్వరూప,వైస్ చైర్మెన్ నర్సింగం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జే ప్రవీణ్ కుమార్, పీడీ హౌసింగ్ శంకర్, డీపీఓ షర్ఫుద్దీన్, ఎంపీడీఓ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## క్రీడలతోనే మానసిక ఉల్లాసం...

**- జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే - ఉత్సాహంగా సాగిన పోలీస్ ప్రెస్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

క్రీడలతో శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం కలుగుతుందని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే అన్నారు. శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాల మైదానంలో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పోలీస్, ప్రెస్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ను ఆయన ప్రారంభించి, క్రికెట్ ఆడారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూనిత్యం విధి నిర్వహణలో బిజీగా ఉండే పోలీసులు, జర్నలిస్టులు కొంత సేపు ఆహ్లాదకరంగా గడిపేందుకు ఇలాంటి క్రీడలు ఉపయోగపడతాయని అన్నారు. ప్రెస్, పోలీసుల మధ్య మంచి సస్సంబంధాలు



పెరగడానికి ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించడం జరిగిందని,ప్రతి సంవత్సరం క్రికెట్ మ్యాచ్ నిర్వహిస్తున్నామని వెల్లడించారు. క్రీడల ద్వారా ప్రతి ఒక్కరికీ ఆటవిడుపుతో పాటు మంచి టీమ్ స్పిరిట్ వస్తుందని అభిప్రాయపడ్డారు. ఉత్సాహంగా జరిగిన ఈ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ లీగ్ దశలో పోలీస్ ఏ టీం తో సిరిసిల్ల ప్రెస్ క్లబ్ టీం తలపడగా, పోలీస్ బి టీం తో వేములవాడ ప్రెస్ క్లబ్ టీం మ్యాచ్లో పాల్గొన్నాయి. ఈ పోటీలో గెలుపొందిన పోలీస్ ఏ టీం, వేములవాడ ప్రెస్ క్లబ్ టీంలు ఫైనల్లో పోటీ పడగా పోలీస్ ఏ టీం నాలుగు పరుగుల తేడాతో వేములవాడ ప్రెస్ క్లబ్ టీంపై విజయం సాధించింది. క్రికెట్ పోటీలలో మొదటి స్థానంలో నిలిచిన పోలీస్ ఏ టీం, రెండవ స్థానంలో నిలిచిన వేములవాడ ప్రెస్ క్లబ్ టీం, మూడవ స్థానంలో నిలిచిన సిరిసిల్ల ప్రెస్ క్లబ్ టీంలకు జిల్లా ఎస్పీ ట్రోఫీలను బహికరించారు. అంతకుముందు ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన టీవీ9 విలేఖరి గర్దాస్ ప్రసాద్ మృతికి సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, పాత్రికేయులు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





## ప్రతిభావంతులకు పోపా చేయూత

**- ఘనంగా ప్రతి పురస్కారాల ప్రదానం**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

ప్రతిభావంతులైన విద్యార్థుల ఉన్నత విద్యకు (పోపా)పద్మశాలి ఆఫిషియల్స్, ప్రొఫెషనల్స్ అసోసియేషన్ నిరంతరం చేదోడుగా నిలుస్తుందని పలువురు వక్తలు అన్నారు. పోపా ఆధ్వర్యంలో ప్రతిభావంతులైన విద్యార్థులకు పురస్కారాల ప్రదానోత్సవం పట్టణంలోని పద్మశాలి కల్యాణభవనంలో శనివారం నిర్వహించారు. అతిథులుగా టెక్స్టైల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ మాజీ చేర్మన్ గూడూరి ప్రవీణ్, ప్రముఖ వైద్యులు గూడూరి రవీందర్, గీతావాణి, ఎంఈవోలు దూస రఘుపతి, కృష్ణహరి, విశ్రాంత ప్రిన్సిపాల్ గాజుల ప్రతాప్, మచ్చ అనందం. న్యాయవాది. గెంట్యాల భూమేశ్, మామిడాల భూపతి తదితరులు హాజరై మాట్లాడారు. పద్మశాలి సామాజిక వర్గంలో ప్రతిభకు కొదవలేదని, పేదరికం పెద్ద చదువులకు ఆటంకం కాకూడదని ఉన్నత చదువులకు ప్రోత్సాహం అందిస్తున్నట్లు వెల్లడించారు. ప్రతి వేసవిలో విద్యార్థుల శ్రేయస్సు కోసం పాలిసెట్, స్పోకెన్ ఇంగ్లిష్ ఉచిత శిక్షణలతో పాటు కార్మిక ప్రాంతాల్లో ఆరోగ్య, వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అవార్డులు అందుకున్న విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్ణయించుకుని రాజీ లేని కృషితో జీవితంలో రాణించాలని ఆకాంక్షించారు.



అనంతరం ఎస్సెస్సీ, ఇంటర్మీడియట్, ఎంసెట్, ఇంజనీరింగ్ వంటి కోర్సుల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులు, ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. పోపా సేవల్లో ప్రత్యక్ష భాగస్వాములను. ఆర్థిక విరాళాలు అందించిన దాతలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పోపా ప్రతినిధులు దేవత ప్రభాకర్, చేరాల ప్రభాకర్, బైర్ ప్రభాకర్, ఆడెపు వేణు, మోర దామోదర్, అంకారపు జ్ఞానోద, వాసాల హరిప్రసాద్, గడ్డం సత్యనారాయణ, శ్రీపతి భూమేశ్, గుండెల్లి రవి, ద్యావనపెల్లి పరమేశ్వర్, బండారి శ్రీనివాస్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మృతుడి భౌతిక కాయానికి నివాళి

**సూర్య, వేములవాడ**

వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజు పల్లెలో అనారోగ్యంతో మరణించిన విక్కుర్తి రాజేశం భౌతిక కాయానికి శనివారం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి నివాళులర్పించి, వారి



కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట గుడిసె సదానందం, ఏనుగు తిరుపతి రెడ్డి, నల్ల సతీష్ రెడ్డి, విక్కుర్తి సాయి గౌడ్, మిట్టపల్లి అనిల్, నల్ల రవి, అయిత వెంకటేశం తదితరులు ఉన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఆమోదం చరిత్రత్మక నిర్ణయం

**- ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్**

**సూర్య బోయినపల్లి**



తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు కల్పిస్తూ ఆర్డినెన్స్ జారీ చేయడానికి రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలపడం చారత్రాత్మక నిర్ణయమని ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్ అన్నారు. బోయిన్పల్లి మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేబినెట్ సమావేశంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళతామని ప్రభుత్వం ప్రకటించడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఇందుకోసం 2018లో తెచ్చిన చట్టాన్ని సవరించాలని దేశంలోనే కుల గణన చేపట్టి విజయవంతం చేసుకొని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలువురికి ఆదర్శంగా నిలిచిందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో పాటు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## అక్రమంగా వరద కాలువ మట్టి తరలింపు

**- జేసిబి, నాలుగు ట్రాక్టర్లు సీజ్**

**- అనుమతి లేకుండా తరలిస్తే కేసులే**

**- ఎస్సై సిరిసిల్ల అశోక్**

**సూర్య ఇల్లంతకుంట**

మిడ్ మానేరు ప్రాజెక్టు నుండీ వచ్చే కుడి వరద కాలువ గాలిపల్లి గ్రామ శివారులో వున్నటువంటి కాలువ మట్టిని అక్రమంగా జేసిబితో త్రవ్వుతూ నాలుగు ద్వారా తరలిస్తున్న ట్రాక్టర్లను నమ్మదగిన సమాచారంతో ఇల్లంతకుంట పోలీస్లు, టాస్క్ ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా దాడి చేసి పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై సిరిసిల్ల అశోక్ తెలిపారు.మట్టిని త్రవ్వేందుకు అనుమతులు వున్నాయా లేదా అడిగి తెలుసుకుని, అనుమతి పత్రాలు లేనందున జేసిబి, నాలుగు ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్కు తరలించారు. ప్రభుత్వ, ప్రైవేటు భూమిలో తవ్వకాలు,మట్టి తరలింపు జరుపుటకు సంబంధిత శాఖతో అనుమతి తీసుకోవాలని, లేనిచో వారిపైన చట్ట ప్రకారం వాహనాలు సీజ్ చేస్తామని ఎస్సై హెచ్చరించారు.

## మల్లేశం యాదవ్ సంతోష్ చారిలకు తెలుగు వెలుగు "మహానంది" పురస్కారం..

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన బొంగు మల్లేశం యాదవ్ సేంద్రియ వ్యవసాయ రంగంలో గత కొన్ని సంవత్సరాలుగా ఆధునిక పద్ధతులతో రాణిస్తు న్నందుకు, మండల కేంద్రానికి చెందిన చేపూరి సంతోష్ చారి వడ్రంగి శిల్ప కళా రంగంలో తన నైపుణ్యానికి గుర్తింపుగా తెలుగు వెలుగు జాతీయ సాహితీ వేదిక ఆధ్వర్యంలో మహానంది పురస్కారాలు శనివారం అందుకున్నారు. హైదరాబాద్లో త్యాగరాయ గాన కల నిలయంలో ఈ పురస్కారాలను తెలుగు వెలుగు జాతీయ సంస్థ చైర్మన్ పోలోజు రాజకుమార్, బతుకమ్మ తల్లి గ్రంథకర్త ప్రపంచ గిన్నిస్ బుక్ రికార్డు విజేత, బ్రహ్మశ్రీ డాక్టర్ వంగాల శాంతి కృష్ణ ఆచార్య, తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వలబోజు మోహన్ రావు, కవి పండితుడు దైవాజ్ఞ శర్మ చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు. మహానంది పురస్కారం పొందడం చాలా ఆనందంగా ఉందని అవార్డు గ్రహీతలు మల్లేశం యాదవ్ చేపూరి సంతోష్ చారిలు పేర్కొన్నారు. వీరికి ఈ అవార్డు రావడం పట్ల స్నేహితులు గ్రామస్థులు పలువురు అభినందించారు.



# స్వర్ణకారుల సమస్యలు పరిష్కారానికి కృషి

## - జువ్వాడి నర్సింగరావు - నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం..

**సూర్య మెట్‌పల్లి**



స్వర్ణకారులకు ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు. ఇటీవల ఎన్నికైన వెండి, బంగారు వర్తక సంఘం నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్ణకారులకు వృత్తిపరంగా ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని పరిష్కారానికి తప్పకుండా తన వంతు కృషి చేస్తానన్నారు. అలాగే స్వర్ణకార సంఘం సేవా భవనానికి నిధులు మంజూరు చేయాలని స్వర్ణకార సంఘం అధ్యక్షుడు వంగల మహేష్ కోరగా. నిధులు మంజూరు చేయిస్తానని అన్నారు. అర్హులైన స్వర్ణకార కుటుంబాలకు ప్రభుత్వపరంగా వచ్చే పథకాలతో లబ్ధి చేకూరేలా చూస్తానని, స్వర్ణకారులలో స్థలం ఉండి ఇల్లు లేని వారుంటే తప్పకుండా మంజూరు చేయిస్తానని అన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికై అధ్యక్షుడు బిజ్జారపు నవీన్, ప్రధాన కార్యదర్శి తిప్పర్తి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు గాలిపెల్లి నాగరాజు, కోశాధికారిగా ఇల్లెందుల ఉదయ్, సహాయ కార్యదర్శిగా తొగిటి నరేష్ లతో ఎన్నికల అధికారులు బిజ్జరపు మురళి,ఏలేశ్వరం నాగభూషణం,తోగిటి శ్రీనివాస్‌లు ప్రమాణ స్వీకారం చేయించారు.వీరితో పాటు కార్యవర్గ సభ్యులు తిప్పవరం అశోక్, నాంపల్లి పవన్, ఇల్లెందుల నరేష్, తుమ్మనపల్లి మారుతి ల కు ధ్రువీకరణ పత్రాలు అందచేశారు.నూతన అధ్యక్ష కార్యవర్గ సభ్యులను జువ్వాడి నర్సింగరావుతో పాటు, స్వర్ణకారులు,బులియన్ అసోసియేషన్ అధ్యక్షులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం రాష్ట్ర నాయకులు ఇల్లెందుల కృష్ణమాచారి, నాంపల్లి మారుతి,వంగల మహేందర్, బిజ్జరపు భూమేశ్వర్, గన్నారపు కిషన్, శ్రీధర్. కోటగిరి వెంకటస్వామి, బిజ్జారపు శ్రీనివాస్,సీనియర్ జర్నలిస్ట్ కోటగిరి దశరథం, అల్లూరి మహేందర్ రెడ్డి, తిప్పిరెడ్డి అంజిరెడ్డి, జెట్టి లక్ష్మణ్, సిల్వర్ జువెల్లర్స్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు తోగిటి రమేష్,ప్రధాన కార్యదర్శి కోటగిరి తిరుమల్, ఉపాధ్యక్షుడు బిజ్జరపు రఘునాథ్,స్వర్ణకార సంఘం కార్యదర్శి విద్యాసాగర్, ఉపాధ్యక్షుడు శ్రీపాద సతీష్,సహాయకార్యదర్శి కలికోట లక్ష్మణ్, జగిత్యాల, కోరుట్ల,రాయికల్,ఖానాపూర్ బులియన్ అధ్యక్షులు మురళి,బిజ్జరపు శ్రీనివాస్, శ్రీనివాస్,వెంకటాద్రి,స్థానిక స్వర్ణకార సంఘం, వ్యాపార సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశం

**సూర్య జగిత్యాల**



తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జగిత్యాల జిల్లా కార్యవర్గం ప్రథమ సమావేశం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ద్యావర సంజీవరాజు, మేన్నేని రవీందర్ రావుల ఆధ్వర్యంలో శనివారం జరిగింది. ఈ సందర్భంగా కార్యవర్గం సమావేశంలో పలు తీర్మానాలు చేశారు. ఆసక్తి కలిగి అర్హులైన జర్నలిస్టులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని, జర్నలిస్టులకు హెల్త్ కార్డులు అందేలా కార్యచరణ చేపట్టాలని తీర్మానించారు. త్వరలోనే నూతన జిల్లా కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని, సభ్యత్వం పొందిన జర్నలిస్టులు అందరికీ గుర్తింపు కార్డులను అందేలా చర్యలు చేపట్టాలని కార్యవర్గం తీర్మానం చేసింది. ఈ కార్యక్రమంలో కోశాధికారి ఎం శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు కాసం శ్రీనివాసరెడ్డి, రాగం రమేష్, ఉత్తెం మహేష్, పిప్పరి శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆముద లింగారెడ్డి, సంయుక్త కార్యదర్శి లు దూడ జీవన్, బి.అన్వేష్ ఎం.శ్రీనివాస్, అనంతుల కాంతారావు, నేషనల్, స్టేట్ కౌన్సిల్ సభ్యులు నల్లాల జైపాల్, రేణికుంట శ్రీనివాస్, ఎన్నం కిషన్ రెడ్డి, బలిజ రాజారెడ్డి, కార్యవర్గ సభ్యులు మాకు రాజలింగం, వేముల కృష్ణ, గుగ్గిళ్ళ సత్యనారాయణ, కొప్పుల శ్రీధర్, అట్ల నగేష్, చింత రోజా, ఎండి ఆజం, గోపాడి నరేందర్ రావు, కడలి మోహన్ రావు, ముల్కల రాజేశం, మాణిక్యం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ జారీకి నిర్ణయించిన ప్రభుత్వంకు కృతజ్ఞతలు

**- టీబీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



విద్యా,ఉద్యోగ, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ జారీకి రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించడం పట్ల టీబీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. శనివారం జిల్లా కేంద్రంలో టీ బీసీ జేఏసీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వంకు కృతజ్ఞతలు తెలుపుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ,సీనియర్ సిటీజేన్స్ సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్,మాజీ మంత్రి టీ.జీవన్ రెడ్డిల ఫ్లెక్సీ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ 73,74 రాజ్యాంగ సవరణల ద్వారా ఆర్టికల్ 246 ఢీ 6 టీ 6 ప్రకారం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వంకు ఉందన్నారు.రిజర్వేషన్ల పెంపునకు అన్ని పార్టీలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్,సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు చిలుక రమేష్,రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగం భాస్కర్,వెల్మల ప్రకాష్ రావు,మహిళా అధ్యక్షురాలు కస్తూరి శ్రీమంజరి,తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్టియు టిఎస్ మహిళా విభాగం ఆధ్వర్యంలో ఆషాడ మాస గోరింటాకు ఉత్సవం

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఓల్డ్ హైస్కూల్లో పిఆర్టియు టిఎస్ రాష్ట్ర మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు జమున ఆధ్వర్యంలో శనివారం రోజున ఆషాడ మాస గోరింటాకు ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జగిత్యాల అర్బన్ మండల విద్యాధికారి చంద్రకళ మాట్లాడుతూ ఆషాడ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం ఒక ఆచారం ఇది మహిళల సౌభాగ్యానికి ఆరోగ్యానికి సూచికగా భావిస్తారు. ఈ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం వలన అందం పెరగడమే కాకుండా వేడిని తగ్గించి రక్త ప్రసరణను మెరుగుపరుస్తుందని వారన్నారు. మరో ముఖ్య అతిథి జగిత్యాల రూరల్ మండల విద్యాధికారి గాయత్రి మాట్లాడుతూ పురాణాల ప్రకారం గోరింటాకు పెట్టుకోవడం వల్ల స్త్రీ సౌభాగ్యవంతురాలు అవుతుందని భర్తతో సంతోషంగా ఉంటుందని నమ్ముతారు. గోరింటాకు పెట్టుకోవడం ఒక సంప్రదాయం ఇది తరతరాలుగా వస్తున్న ఆచారం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అనిత వసంత రాణి, రాష్ట్ర మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు శశికళ, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వసంత, చందన, అనిత, రాష్ట్ర కార్యదర్శిలు అనూజ, జిల్లా నాయకులు ప్రశాంతి, శ్రీదేవి, పద్మ, సరోజ, అర్చన, సునీత, శ్రీలత, మోహిని, మునీంద్ర, సువర్ణ, ప్రశాంత్, రేఖ తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల పట్టణానికి స్కూల్ మంజూరు చేయించిన ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

**సూర్య కోరుట్ల ప్రతినిధి**



కోరుట్ల నియోజకవర్గంలో కోరుట్ల పట్టణ విస్తరణ లో బాగంగా 3వ వార్డు మాదాపూర్ కాలనీ ఏర్పడింది అయిన కాలనీ లో స్కూల్ లేక కాలనీ విద్యార్థి, విద్యార్థినిలు ప్రక్కన ఉన్న మాదాపూర్ గ్రామం వెళ్ళే వారు పిల్లల కష్టాన్ని చూచి చదువు విలువ యొక్క గొప్పతనాన్ని తెల్సిన ఎమ్మెల్యే 3వ,వార్డు మాదాపూర్ కాలనీలో స్కూల్ ఏర్పాటు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ విద్యాశాఖ సెక్రటరీ నవీన్ నికోలస్ ఐఏఎస్ ని కలిసి కోరుట్ల పట్టణంలోని మాదాపూర్ కాలనీలో మల్లాపూర్ మండలం,ఓబులాపూర్ తండా గ్రామంలో మెట్పల్లి మండలంలోని మారుతీనగర్ లో ప్రభుత్వ పాఠశాలలు ఏర్పాటు చేయించిన ఎమ్మెల్యే పని తనానికి నిదర్శనం కొందరు నాయకులు ఎమ్మెల్యేని విమర్శించడం సరికాదన్నారు. ఎమ్మెల్యే అహర్నిశలు కోరుట్ల నియోజకవర్గం కొరకు పాటు పడుతున్నారు.ఈ సమావేశంలో కోరుట్ల పట్టణ నాయకులు భూపెల్లి నగేష్, మాజీ కౌన్సిలర్ రహీం పాషా, బింగి సంతోష్, కటుకం రవి,దువ్వ సత్యనారాయణ, ఇర్నాల రాజరెడ్డి, అస్లాం తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కార్యవర్గ సభ్యులకు సన్మానం

**సూర్య మెట్‌పల్లి**



టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జగిత్యాల జిల్లా కార్యవర్గంలో పట్టణానికి చెందిన మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా సభ్యులు భాశెట్టి హరీష్, సాజిద్ పాషాలు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా టిపిసిసి డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజీత్ రావు నివాసంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోద్దీన్ పాషా,రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి అందె మారుతీ, తోగిటి నాగరాజు,శ్రీరాముల శ్రీనివాస్ ముద్దం ప్రశాంత్, కోరే రాజ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## గ్రామదేవతలకు ఆషాడ మాసం సందర్భంగా చీరలు,పూజా సామాగ్రి అందజేత

**- గిరి ప్రదక్షిణ వ్యవస్థాపకులు సురేష్ ఆత్మారాం**

**సూర్య కొడిమ్యాల**



కొడిమ్యాల మండల కేంద్రంలోనీ హనుమాన్ గుడి ముందు పోచమ్మ, ఇందూర్ పోచమ్మ, ఎల్లమ్మ దేవాలయాలకు ఆషాడ మాసం సందర్భంగా చిలుకూరి బాలాజీ దేవాలయం శివాలయం ప్రధాన అర్చకులు మరియు కొండగట్టు గిరి ప్రదక్షణ వ్యవస్థాపకులు సురేష్ ఆత్మారామ్ మహారాజ్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమం దాతల సహకారంతో ఆలయాలకు చీరలు, ఒడి బియ్యం, పూజా సామాగ్రి తదితర సామగ్రి శనివారం రోజున గిరి ప్రదర్శన సభ్యులు ఆధ్వర్యంలో అందజేయబడింది.కొండగట్టు గిరి ప్రదక్షిణ సభ్యులు, ఆలయ సభ్యులు,పూజారులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా,కొండగట్టు గిరిప్రదక్షిణ సభ్యులు చెన్న దేవేందర్,మంచాల శ్రీనివాస్, కంచర్ల రామస్వామి, రాకేష్, ఏనుగు ఆదిరెడ్డి, బాలే గణేష్, అర్చకులు దెందుకూరి భాస్కర్,ఇందూర్ పోచమ్మ,వూల్లె పోచమ్మ,ఎల్లమ్మ. దేవాలయాల అధ్యక్షులు రాచకొండ చంద్ర మోహన్,గడ్డమీది గంగయ్య, నేరెళ్ళ లక్ష్మణ్,ఆలయ నిర్వాహకులు మరియు ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొనడంతో కార్యక్రమం మరింత విజయవంతంగా జరిగింది.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com



# నిజమైన లబ్ధిదారులకు ప్రజాప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్లు

- ఎన్నికల హామీలను దశల వారిగా అమలు చేస్తున్నాం
- సన్న బియ్యం ఇచ్చే రాష్ట్రం దేశంలో తెలంగాణ
- కోటి 87 లక్షల రూపాయల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం
- రానున్న ఎన్నికల్లో నేను బలపరిచిన అభ్యర్థులను ఆశీర్వదించాలి
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను దశల వారీగా పూర్తి చేస్తున్నామని, సన్న బియ్యం అందించే రాష్ట్రం దేశంలో ఏకైక రాష్ట్రం తెలంగాణ అని, రాబోయే ఎన్నికల్లో నేను బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. శనివారం కాల్వశ్రీరాంపూర్ మండలం లోని మంగపేట, కునారం, గంగారం, పందిళ్ళ గ్రామాల్లో ఒక కోటి 87 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ప్రభుత్వ పాఠశాలల ప్రహరీ గోడలు, ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ప్రత్యేక మరమ్మతుల నిర్మాణాలను అదేవిధంగా పందిళ్ళ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల సైన్స్ ల్యాబ్ నూతన భవనాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయా గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసి, ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులకు పట్టాలను అందజేశారు. అనంతరం వన మహోత్సవంలో భాగంగా కునారం, గంగారం గ్రామాల్లో ఎమ్మెల్యే విజయరమణా రావు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం సంవత్సర కాలంలోపే పది సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో పది సంవత్సరాలు ఈ తెలంగాణ రాష్ట్రం ఎంతో వెనుకకు పోయిందని, ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని, రైతులకు రుణ మాఫీ చేయలేదని, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతుల వడ్లు తరుగు పేరా దోపిడీ చేశారే తప్ప అభివృద్ధి ఎక్కడ జరిగిన దాఖలాలు





లేవన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రెండు లక్షల లోపు రుణమాఫీ జరిగిందని, రుణమాఫీ విషయములో ఏమైనా అనుమానాలు ఉంటే మీ గ్రామాల్లోని ముఖ్య కూడళ్లలో రుణమాఫీ రైతుల పేర్లు, ఎంత రుణమాఫీ జరిగిన విషయాన్ని గోడ ప్రతులు అంటించడం జరిగిందన్నారు. రుణమాఫీ విషయములో గగ్గోలు పెట్టే ప్రతిపక్ష నాయకులు రుణమాఫీలో వారి పేర్లు ఉండడంతో ప్రస్తుతం నోరు మూసుకున్నారన్నారు. బిఆర్ఎస్ నాయకులైన బావా బామ్మర్దులు లేనివి కల్పించి ప్రజలు మధ్య పెట్టే పనిలో పడ్డారని వారి మాటలు ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. గత బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు 10 సంవత్సరాలు విచ్చలవిడిగా కరెంటు బిల్లులు వెయ్యడంతో పాటు నిరుపేదలు బిల్లులు కట్టకుంటే వారు మీద కూడా కేసులు చేసి, దళిత కాలనీలో బిల్లులు కట్టకుంటే జబర్దస్తీగా కరెంటు వైర్లు తొలగించి కాలనీలనే చీకటిలో ఉంచారన్నారు. ఆరు నెలలు సంవత్సరమునకు ఒక్కసారి ఎసిడి అదనపు బిల్లులు వేసి ప్రజలను ఎంతో ఇబ్బంది పెట్టారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో 200 యూనిట్ల ఉచిత కరెంటుతో ఏ గ్రామానికి వెళ్లిన సుమారు 95% గ్రామ ప్రజలకు కరెంటు బిల్లు రావడం లేదన్నారు. ఒక గుంట నుండి ఎన్ని ఎకురాలైన సాగు చేసే ప్రతి రైతుకు ఎకరాకు ఆరు వేలు చొప్పున ఈ రాష్ట్రంలో 9,000 వేల కోట్లు ప్రభుత్వం జమ చేసిందన్నారు. గత ప్రభుత్వం సన్న వడ్లకు బోనస్ ఇస్తామని ప్రకటించి రైతులను మోసం చేసిందని రేవంత్ రెడ్డి ప్రభుత్వం క్వింటాలకు 500 బోనస్ మాట తప్పకుండా ప్రతి రైతు ఖాతాలో పడ్డాయి అన్నారు. గత వేసవి పంటకు త్వరలో బోనస్ పడుతుందన్నారు. మంగపేట గ్రామంలో లిఫ్ట్ మంజూరు చేయించి సాగునీటికి ఇబ్బంది లేకుండా చూస్తానన్నారు. కూనారం జాఫర్ ఖాన్ పేట రోడ్డు, కునారం పెద్దరాతుపల్లి బిటి రోడ్డు, జగదాంబ ఓర్రె పై పై బ్రిడ్జి, గంగారం నుంచి పందిళ్ళ వరకు డబుల్ రోడ్డు, పలు పనులకు నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అహర్నిశలు పనిచేస్తుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన వారు ప్రతి ఒక్కరు ఇల్లు నిర్మించుకోవాలని మంజూరు కాని నిరుపేదలకు కూడా ఇల్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డులు రాక ప్రజలు ఇబ్బంది పడ్డారని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రేషన్ కార్డులు అర్హులైన అందరికీ ఇవ్వడం జరిగిందన్నారు. సంవత్సర కాలంలోనే ఇన్ని సంక్షేమ పథకాలు గ్రామాల అభివృద్ధితో ముందుకు పోతున్న గ్రామాల ప్రజలు నన్ను ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపించినట్లు నేను సూచించిన అభ్యర్థిని జడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డ్ మెంబర్లలో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజన వేన సదయ్య, ఈద సత్యనారాయణ రెడ్డి, బాలే సమ్మయ్య,ఎండీ మునీర్, తులా మనోహర్ రావు, డొంకెన మొగిలి, ఎండి ఖలీమ్,బంగారు రమేష్,ఎండి సజ్జు, పొన్నమనేని దేవేందర్ రావు, రావి సదానందం, అధికం శంకర్ గౌడ్,మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు, ఎంపీడీవో పూర్ణచంద్రరావు, హౌసింగ్ డిఇ పరమాచారి, ఏ ఈ వసంత, ఎంపీ ఓ ఆరిఫ్, ఆయా గ్రామాల కార్యదర్శులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మహిళలు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో బదిలీలు సహజం

- ఏపిఎ జీఎం కొలిపాక నాగేశ్వరరావు

**సూర్య, సెంటినరీ కాలనీ**



విధి నిర్వహణలో బదిలీలు సహజమని ఏపిఎ జీఎం కొలిపాక నాగేశ్వరరావు అన్నారు. రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా సివిల్ విభాగం సూపరింటెండింగ్ ఇంజనీర్గా విధులు నిర్వహిస్తూ, కొత్తగూడెం కార్పొరేట్ ఏరియాకు బదిలీపై వెళ్తున్న పి.రాజేంద్ర ప్రసాద్ను అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు శనివారం వారి కార్యాలయంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏరియాలో విధేయతతో, అంకిత భావంతో వారు అందించిన సేవలు ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ కె.యాదయ్య, ఎస్వోటు జీఎం బండి సత్యనారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్ సి.హెచ్.వెంకటరమణ, సివిల్ డిజిఎం రాజేంద్ర కుమార్, పర్చేజ్ డీజీఎం పి.డి.సుధాకర్, సీనియర్ ఫైనాన్స్ ఆఫీసర్ శిరీష, తదితరులు పాల్గొన్నారు.

## రామగిరి ఎస్సైని సన్మానించిన సిపిఐ పార్టీ నాయకులు

**సూర్య, సెంటినరీ కాలనీ**




రామగిరి మండలం ఎస్సై శ్రీనివాస్ ని సిపిఐ పార్టీ మండల నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. బోకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ వైవిరావు, సిపిఐ పార్టీ మండల సెక్రటరీ జూపాక రామచందర్, మంథని డివిజన్ ఇంచార్జ్ గౌతమ్ గోవర్ధన్, ఓసీపీ-2 అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ కే.సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## తల్లి బిడ్డల ఆరోగ్యం అందరి బాధ్యత

- డిఆర్డిఓ కాళిందిని

**సూర్య-పెద్దపల్లి రూరల్**



అంగన్వాడి కేంద్రం వచ్చే గర్భిణీ స్త్రీలు, బాలింత లకు పౌష్టికాహారం అందించాలని, తల్లి బిడ్డల ఆరోగ్యం మన అందరి బాధ్యత అని డిఆర్డిఓ కాళిందిని అన్నారు. ఇందిరా మహిళా శక్తి సంబురాలల్లో భాగంగా పెద్దపల్లి మండలం లోని పెద్దకల్వల గ్రామంలోనీ అంగ న్వాడీ సెంటర్ను విజిట్ చేసి అంగన్వాడీ సెంటర్ ద్వారా అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రతల గురించి, సభ్యులందరు హెల్త్ ఇన్సూరెన్స్ చేసుకోవాలని, ఎవరికైనా ఏదైనా ఆరోగ్య సమస్యలు వస్తే హెల్త్ ఇన్సూరెన్స్ వాళ్ళ అందే ప్రయో జనాలను వివరించారు.ప్రభుత్వం ద్వారా అంగన్వాడీ సెంటర్లు అందించే పౌష్టికహార, ఆరోగ్య సేవలను సభ్యులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఏపీయం సంపత్ కుమార్, సీసీ రాజ్ కుమార్,అంగన్వాడీ టీచర్స్ సెర్ప్ సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి మండల ఉపాధ్యక్షుడిగా పిల్లలమర్రి రాములు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**




రాష్ట్ర కమిటీ ఆమోదం పొందిన నూతన బిజెపి మండల కమిటీలో కాల్వ శ్రీరాంపూర్కు చెందిన పిల్లలమర్రి రాములు ఏకగ్రీవంగా ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పలువురు పిల్లల మర్రి రాములును సన్మానించారు. తన నియామకానికి సహకరించిన బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యలా ప్రదీప్ కుమార్, జిల్లా అధ్యక్షుడు కర్రే సంజీవరెడ్డి, మండల అధ్యక్షులు చిలువేరు సంపత్ కుమార్లతో పాటు నియామకానికి సహకరించిన బిజెపి నాయకులందరికీ రాములు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ ఉప్పుల కుమార్, చిలువేరు సదయ్య, నార్ల రాజయ్య, గురిజాల గణపతి రెడ్డి, పూర్ణ చంద్రయ్య,తాటిపెల్లి ప్రసాద్, వేముల రాజు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## మంత్రులకు ఘన సన్మానం

**సూర్య - పెద్దపల్లి రూరల్**

నూతనంగా మంత్రి పదవీ బాధ్యతలు చేపట్టిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్, గడ్డం వివేక్ వెంకట స్వామి లను రెయిన్బో ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నీలారపు రజిత శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా మంత్రులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రెయిన్బో ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నీలారపు రజిత మాట్లాడుతూ కార్మిక శాఖ మంత్రిగా గడ్డం వివేక్ వెంకటస్వామి, సంక్షేమ శాఖ మంత్రిగా అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తారని, సంక్షేమ పథకాల అమలులో ముందుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. వివేక్, లక్ష్మణ్ కుమార్ లకు రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించినందుకు ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, సీనియర్ కాంగ్రెస్ నేతలకు నీలారపు రజిత కృతజ్ఞతలు తెలిపారు.



# స్వర్ణకారులకు ప్రభుత్వం చేయూత అందించాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



కార్పొరేట్ జ్యూవెలరీ దుకాణాల వల్ల ఉపాధి కోల్పోయి ఎందరో స్వర్ణకారులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, స్వర్ణకారులకు రాష్ట్ర ప్రభుత్వం చేయూత ఇవ్వాలని జిల్లా స్వర్ణకార సంఘం నాయకులు కోరారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో శనివారం స్వర్ణకారుల సంఘం సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో చేతి వృత్తులకు మళ్లీ మంచి రోజులు వస్తాయని భావించి తెలంగాణ ఉద్యమంలో ముఖ్య భూమిక పోషించిన విశ్వబ్రాహ్మణ స్వర్ణకారులకు రాష్ట్ర ఏర్పాటు తర్వాత కూడా ఇంకా అన్యాయం జరుగుతూనే ఉందని, స్వర్ణకారుల మనుగడను దెబ్బతీసే విధంగా కార్పొరేట్ తరహాలో నూతనంగా జువెల్లరీ షోరూంలు విరివిగా ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కులవత్తులనే నమ్ముకొని ఆధారపడిన స్వర్ణకార కుటుంబాలు పనులు కరువై రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందన్నారు. బంగారం పనులు తక్కువ అవ్వడం మూలంగా గత ఆరు నెలల కాలంలో అనేక కుటుంబాలు హత్యహత్యలకు పాల్పడిన సంఘటనలు చోటుచేసుకున్నాయని వాపోయారు. ప్రభుత్వం వద్ద పెండింగ్ 5 మెన్ కమిటీ రిపోర్టులను యథాతదంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. తమిళనాడు రాష్ట్రంలో ఉన్న విధంగా మన రాష్ట్రంలో కూడా వెంటనే స్వర్ణకార వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలేని, జీఓ 272 ప్రతిష్టంగా అమలు చేసి అందులో గల లోపాలను సవరించి స్వర్ణకారులపై జరుగుచున్న పోలీస్ వేధింపులను అరికట్టాలని కోరారు. సమావేశంలో పలు సమస్యలపై చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్వర్ణకారులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్షులు రంగు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి శ్రీరామోజు రాజు, ముఖ్య సలహాదారు కందుకూరి పెద్దన్న ప్రకాష్ రావు, కోశాధికారి కనపర్తి భాస్కర చారి, నాయకులుకొండపర్తి నరహరి, కట్ట నగేష్ కుమార్, కట్ట. శ్రీధరా చారి, బొజ్జం పురుషోత్తం, పూసాల చంద్రశేఖర్, పూసాల బాలాజీ, సిరికొండ నాగన్న, దేవరకొండ నాగేష్, మోదపురం విజయ్, ఉప్పల రామ్మూర్తి, బొజ్జం రవీందర్ చారి, శ్రీరామోజు జగదీశ్వర్ చారి, కట్ల శ్రీనివాస్, బెజ్జంకి శ్రీనివాస్, కందుకూరి రామ్మూర్తి, కొండపర్తి బ్రహ్మం పాల్గొన్నారు. అనంతరం విశ్వ బ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక పోస్టర్లు విడుదల చేశారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం, మంత్రి, ఎమ్మెల్యే ఫోటోలకు పాలాభిషేకం

**సూర్య, చొప్పదండి**



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసేందుకు మంత్రి మండలి నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, చొప్పదండి శాసనసభ్యులు డా.మేడిపల్లి సత్యం ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుంటి స్వరూప ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42 శాతం స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం కల్పించుటకు ఆర్డినెన్స్ తీసుకొస్తున్న ప్రజా ప్రభుత్వానికి అందరి ఆశీస్సులు ఉండాలని, కాంగ్రెస్ పార్టీ బలపర్చిన బిసి అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.నిబద్ధతో ప్రజారంజక పరిపాలన అందిస్తున్న రేవంత్ రెడ్డికి స్థానిక ఎన్నికల్లో విజయం బహుమతిగా ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటి రెడ్డి పద్మాకర్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్,పట్టణ అధ్యక్షులు నిజనపురం చందు,మాజీ మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ భూంరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పేరుమండ్ల గంగయ్య గౌడ్,మాజీ కౌన్సిలర్ కొట్టె అశోక్, మాజీ ఎంపీపీ వొల్లల కృష్ణహరి,మాజీ పట్టణ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్,ఆత్మ చైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి,నాయకులు గుర్రం రమేష్,కడారి శంకర్, మునిగాల చందు, తాళ్ళపెల్లి శ్రీనివాస్, తొడేటి దేవిడ్,మావురపు రాములు,దుస కైలాషపతి,నేరుమట్ల మల్లేశం, మార్కెట్ డైరెక్టర్స్ ఈర్ల స్వామి, పెరుమండ్ల రవీందర్,పతిపాక నరేష్, చుప్ప శ్రీనివాస్, చిలుముల స్వప్న, గర్మకుర్తి సునీత,గ్రామ శాఖ అధ్యక్షులు సత్తు శ్రీనివాస్,మారం శ్రీనివాస్, పేరుక శ్రీనివాస్,హన్మంతు రెడ్డి,మచ్చ రమేష్, అనుమాండ్ల సత్యం పెద్ది శ్రీనివాస్,పాలురి ప్రసాద్,కొట్టే చంద్రయ్య, కళ్యాణపు శ్రీనివాస్ నల్లాల అఖిల్,చన్ పాషా,బందారి రాజేష్,చాంద్ పాషా,నెల్లి సంతోష్ బోడిగె తిరుపతి, పిట్టల వెంకటేష్,నూనె శేఖర్, రవీందర్ రెడ్డి,నూనె చందు,రాజన్నల తిరుపతి,వెల్మ తిరుపతి రెడ్డి ,నరుకుల్ల గంగరాజు,చీకట్ల గంగారాజు,జక్కుల జనార్దన్,జహంగీర్,ఎండీ రజాక్ పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ఎలిగేడు మండలంలోని శివపల్లి గ్రామములో వ్యవసాయ,ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో తిరుమల ఆయిల్ కేం ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ద్వారా జునేని శ్యామ్ సుందర్ ఆయిల్ పామ్ వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్ పామ్ మొదటి పంట కొనుగోలు ప్రక్రియ చేపట్టడం జరిగింది.రైతు జునేని శ్యామ్ సుందర్ రావు 2022 మార్చి 10న రెండు ఎకరాలలో తన వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్ పామ్ మొక్కలు నాటాడు. అలాగే అధికారుల సూచనలు ఎప్పటికప్పుడు పాటిస్తూ పంటను తీసాడు. ప్రస్తుతం ఈ రెండు ఎకరాలలో సగటున రెండు టన్నుల వరకు దిగుబడి వచ్చిందని, ఒక టన్నుకు రూ. 19 వేల చొప్పున ధర పలుకుతుందని రైతు తెలిపాడు. ఈ మేరకు కలెక్టర్ చేతుల మీదుగా చెక్కును అందుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు.

## గురుకుల విద్యార్థినిలకు వైద్య పరీక్షలు

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులకు శనివారం వైద్య పరీక్షలు నిర్వహించారు. మండల వైద్యాధికారి డాక్టర్ కీర్తన విద్యార్థులకు వైద్య పరీక్షలను నిర్వహించి మందులను అందజేశారు. వాతావరణ పరిస్థితులలో మార్పుల దృష్ట్యా శుభ్రతను పాటించాలని సూచించారు. కార్యక్రమంలో గురుకుల ప్రిన్సిపాల్ ఎల్ స్వాతి, ఆసుపత్రి సూపర్వైజర్ జి శ్రీదేవి, ఏఎన్ఎం నల్లల పుష్పలత నారాయణరెడ్డి ఆశా వర్కర్లు పద్మ, స్వరూప పాల్గొన్నారు.

## నగదు రహిత లావాదేవీలపై అవగాహన

**- బ్యాంకు మేనేజర్ ఎల్. గాంధీ నాయక్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం బేగంపేట గ్రామంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో “ఆర్థిక అక్షరాస్యత మరియు నగదు రహిత” అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకి సెంటినరీ కాలనీ కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు మేనేజర్ ఎల్.గాంధీ నాయక్ హాజరై మాట్లాడారు. ప్రతి ఒక్కరు పొదుపు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, అనవసరమైన లింకులు, ఏపీకే ఫైల్స్ ఓపెన్ చేయకూడదని, ప్రతి ఒక్కరు నగదు పొదుపు చేసుకోవాలని, అదే విధంగా పిఎంజెజెబివై, పిఎంఎస్ బివై ఇన్సూరెన్స్ స్కీంలు చేసుకోవాలని, బ్యాంకు ఫిక్స్ డిపాజిట్లు పై సీనియర్ సిటిజన్లకు అత్యధిక వడ్డీ 8.10 శాతం, నార్మల్ వాళ్ళకు 7.60 శాతం వడ్డీ ఇస్తున్నట్లు తెలిపారు. అనంతరం కేడీసీసీబీ బ్యాంకు చైర్మన్ కొండూరు రవీందర్ రావు పుట్టిన రోజును పురస్కరించుకుని విద్యార్థులకు లాంగ్ నోటుబుక్కులు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్ల రాంకిషన్ రావు, ఉపాధ్యాయులు పద్మజ, గీతారాణి, స్వరూప, శ్రీదేవి, మంగ, శ్రీనివాస్, సంపత్ కుమార్,బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ సాగర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీసీ అభ్యున్నతి కాంగ్రెస్‌తోనే సాధ్యం

**- రోళ్ళ సతీష్**

**సూర్య కరీంనగర్**



స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాన్ని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి రోళ్ళ సతీష్ స్వాగతించారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తూ బీసీలకు న్యాయం జరిగేలా చట్టం రూపొందించారని తెలిపారు. ఫిబ్రవరి 2024న ప్రారంభమైన కులగణన ప్రక్రియను పూర్తి చేసి, ఫిబ్రవరి 2025న నివేదిక ఆమోదించి కేబినెట్ రిజర్వేషన్ల పెంపు నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. బీసీల హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ తీసుకున్న ఈ నిర్ణయం చరిత్రలో నిలిచిపోతుందని రోళ్ల సతీష్ పేర్కొన్నారు.

## కందుల రాజయ్య వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం

**సూర్య కరీంనగర్ టౌన్**



కందుల రాజయ్య రెండవ వర్ధంతి పురస్కరించుకుని కందుల రాజన్న పటేల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కరీంనగర్ సివిల్ ఆసుపత్రిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.రోగులు, వారి కుటుంబాలకు ఉచితంగా భోజనం అందజేశారు. ముఖ్య అతిథిగా హాజరైన కంటెస్టెడ్ ఎమ్మెల్యే పురుమల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, కందుల రాజయ్య క్రమశిక్షణకు మారుపేరని, ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమని అన్నారు.ట్రస్ట్ ప్రతినిధులు ప్రతి నెలా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామన్నారు.

## బ్లూబెల్స్ పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ పట్టణం హనుమాన్ నగర్‌లోని బ్లూబెల్స్ పాఠశాలలో శనివారం బోనాల పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జంగా సునితా మనోహర్ రెడ్డి హాజరై మాట్లాడారు. ఆమె మాట్లాడుతూ తెలంగాణ సంప్రదాయానికి ప్రతీకగా బోనాలు ప్రతి ఆషాఢ మాసంలో గ్రామ దేవతలకు ఘనంగా నిర్వహిస్తారని తెలిపారు. ప్రిన్సిపల్ జంగా సునిత మనోహర్ రెడ్డి పాఠశాల ఆవరణలో బోనాలను వండించి డప్పుచప్పుడు తోడుగా ఊరేగింపుగా అమ్మవారికి సమర్పించారు. అమ్మవారి వేషధారణతో పోతరాజులు, శివశక్తుల నృత్యాలతో ఊరేగింపు విశేష ఆకర్షణగా నిలిచింది.ఈ వేడుకలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొని పండుగను విజయవంతం చేశారు.

## ఎంపీ యుపిఎస్‌లో ఆషాడ మాస మెహెంది సెలబ్రేషన్స్

**సూర్య వీణవంక**



వీణవంక మండలం హిమ్మత్ నగర్ ఎంపీ యుపిఎస్ పాఠశాలలో ఆషాడ మాస “మెహెంది సెలబ్రేషన్” కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు గోనే సత్యం మాట్లాడుతూ ఆషాడ మాసం నందు హిందువుల సంప్రదాయం ప్రకారం నూతనంగా వివాహమైనటువంటి స్త్రీలు పుట్టింటికి వచ్చి ఈ మెహెంది కార్యక్రమాన్ని చేపడతారు. దీంతోపాటుగా పెళ్లి కాని స్త్రీలు, పురుషులు శరీరంలో వేడి తగ్గుతుందని పెట్టుకుంటారని అన్నారు. ఈతరం పిల్లలకి గోరింటాకు ప్రాముఖ్యతను తెలిపే కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వేణు, రజిత, క్రాంతి, అంగన్వాడీ టీచర్లు లావణ్య, స్వరూప, ఆయమ్మలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ధర్మారం ఎస్ఐగా ఎం ప్రవీణ్ కుమార్

**సూర్య ధర్మారం**



ధర్మారం ఎస్ఐగా ఎం ప్రవీణ్ కుమార్ శనివారం నాడు బాధ్యతలు స్వీకరించారు ఇక్కడ పనిచేసిన ఎస్ఐ శీలం లక్ష్మణ్ రామగుండం విఆర్‌కు బదిలీ కాగా, రామగుండం విఆర్ నుండి బదిలీపై వచ్చిన ఎం ప్రవీణ్ కుమార్ శనివారం నాడు బాధ్యతలు స్వీకరించారు.

# ప్రైవేట్ పాఠశాలల స్కూల్ లీడర్ షిప్ 2025 సమావేశం

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ పట్టణంలోని మహాలక్ష్మి కళ్యాణ మండపంలో ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్స్ స్కూల్ లీడర్షిప్ కాన్ఫరెన్స్ 2025 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమాన్ని కరీంనగర్ జిల్లా కలెక్టర్ సమేలా సత్పతి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలాను గుణంగా విద్యా విధానంలో తీసుకు రావలసిన నూతన విధానాల గురించి విపులంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేళా సత్పతి మాట్లాడుతూ MOU పద్ధతిలో ప్రభుత్వ పాఠశాల లోని 6 గురు విద్యార్థులను దత్తత తీసుకుని దాదాపు 6 నెలల పాటు శిక్షణ ఇచ్చి అంతర్జాతీయ వేదిక పైన మాట్లాడేలా సిద్ధం చేసిన పారమిత యాజమాన్యానికి డా. ఇనుగంటి ప్రసాదరావుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



అలాగే ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రముఖ విద్యా వేత్త మాజీ CIET NCERT డైరెక్టర్ ప్రొఫెసర్ రాజారామ్ మాట్లాడుతూ మారుతున్న కాలానుగుణంగా పాఠశాలల పరిపూర్ణ విద్యాభివృద్ధి కొరకు మెళకువలను వివరించారు. పారమిత పాఠశాలల అధినేత పాఠశాలల పనితనాన్ని మెరుగు పరచడానికి అడ్వాన్స్ టీచర్ ట్రైనింగ్ ప్రోగ్రాంను పారమి త పాఠశాలలో ప్రారంభించాం ఇట్టి అవకాశాన్ని అందరూ వినియోగించుకోగలరు అని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమలో కరీంనగర్ పట్టణంలోని పారమిత పాఠశాల విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, కరీంనగర్ పట్టణంలోని బధిర పాఠశాల విద్యార్థులు పాడిన గీతాలు ఆద్యంతం ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలోని 100 ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు పాల్గొన్నాయి.



## బిసిలకు 42% శాతం రిజర్వేషన్లపై సంబరాలు..

**సూర్య గన్నేరువరం**



స్థానిక సంస్థల ఎన్నికలలో బిసి లకు 42% శాతం రిజర్వేషన్లపై తెలంగాణ రాష్ట్ర సర్కార్ తీసుకున్న నిర్ణయం పట్ల కృతజ్ఞతలు తెలియజేస్తూ గన్నేరువరం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి సీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, బిసి సెల్ అధ్యక్షుడు మార్గం మల్లేశం నాయకులు నాయకులు యువజన కాంగ్రెస్ రాష్ట్ర మాజీ సంయుక్త కార్యదర్శి అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులుకొమ్మెర రవీందర్ రెడ్డి, కేడీసీసీ డైరెక్టర్ అలువాల కోటి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మాతంగి అనిల్, టౌన్ ప్రెసిడెంట్ చింతల శ్రీధర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాపోలు నవీన్, కటకం తిరుపతి, వెంకటేశ్వర్, వోడ్నాల నర్సయ్య, తిరుపతి గౌడ్, సంగు వేణు, బుర్ర మల్లేష్ గౌడ్, దొగ్గల ప్రదీప్, తాళ్ళపల్లి రవి, గంగాదర ఆంజనేయులు, కూన కొమురయ్య, పాకాల పర్శరామ్, చెక్కిళ్ళ తిరుపతి గౌడ్, వెదిర విజేందర్, కయ్యం సంపత్, న్యాత నరేష్, రాపోలు వెంకటేష్లు పాల్గొన్నారు.

## సంక్షేమపథకాల్లో కాంగ్రెస్ విఫలం

**- 6 గ్యారెంటీల ఆశ చూపి మోసం చేసిన కాంగ్రెస్**

**సూర్య గంగాధర**

బిఆరెస్ శ్రేణుల మీటింగ్‌లో మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో విఫలమైందని బిఆరెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. భూరుగుపల్లిలోని బిఆరెస్ క్యాంపు కార్యాలయంలో మాట్లాడుతూ రాష్టంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి మాత్రమే కనిపిస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇప్పటివరకు చేసింది ఏమీలేదు అన్నారు. ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలలో కోతలు ఎగవేతలు తప్ప చేసింది ఇచ్చింది శూన్యం అన్నారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తగిన బుద్ధి చేపటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. రైతు బంధు రెండు పంటలకు ఎగనామం పెట్టారని రైతు రుణమాఫీ 60శాతం రైతులకు కూడా జరగలేదని తెలిపారు. మహిళలకు తులం బంగారం, 25వందలు రూపాయలు ఇస్తానని మోసం చేసారు. భూమి లేని పేదలకు 12వేలు ఇస్తామని ప్రజలను మభ్యపెట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల బిఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కోరా జాన్సన్ పాఠశాలలో విజయవంతంగా విద్యార్థి మోక్ ఎన్నికలు

**సూర్య కరీంనగర్**




నగరంలోని కోర జాన్సన్ పాటశాలలో విద్యార్థి మాక్ ఎన్నికలు ఈ శనివారం ఉదయం నిర్వహించారు. ముందుగా ఈ కార్యక్రమాన్నీ పాఠశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాం రెడ్డి,సింహాచలం హరికృష్ణ, వంగల సంతోష్‌రెడ్డి ప్రారంబించారు. ముందుగా పాఠశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, హరికృష్ణ, సంతోష్ రెడ్డి విద్యార్థి ఎన్నికలలో పాల్గోని వారి ఓటు హక్కుని వినియోగించుకున్నారు. తధుపరి వివిధ విభాగల్లో స్కూల్ కెప్టెన్,వైస్ కెప్టెన్, గేమ్స్ కెప్టెన్, సాంస్కృతిక కెప్టెన్, క్రమశిక్షణా కెప్టెన్,వైస్ కెప్టెన్‌లని ఎన్నుకోవడానికి విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం ఎన్నికలలో ఓటు హక్కుని వినయోగించుకున్నారు. ఈ సందర్భంగా డైరెక్టరు హరికృష్ణ,సంతోష్ రెడ్డి మట్లాడుతు ఇలాంటి ఎన్నికలు విద్యార్థుల్లో ఎన్నికల పట్ల అవగాహనని, పోటీతత్వాన్నీ పెంపోధించుకోని నాయకత్వ లక్షణాలను అలవరుచు కుంటారని తెలియ చేసారు. అనంతరం పోటిల్లో పాల్గొన్న విద్యార్థులందరికీ శుభకాంక్షలు తెలియ చేసారు. ఈరోజటి పాటశాల విద్యార్థి ఎన్నికలు నిజమైన ఎన్నికలని తలపించేలా ఉన్నాయని పెర్కొన్నరు. ఈ రోజు కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన బృందనికి పాటశాల యజమాన్యం అభినందనలు తెలియ చేసారు.

## ప్రపంచ మహిళలకు ప్రేరణ మలాలా

**- బుర్ర మధుసూదన్ రెడ్డి**

**సూర్య కరీంనగర్**



మలాలా యూసఫ్‌జాయ్ పోరాటం ప్రపంచ మహిళలకు మార్గదర్శకమని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు లయన్ కెప్టెన్ డా. బుర్ర మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. మలాలా దినోత్సవం సందర్భంగా నందినీ కాన్వెంట్, వాల్మీకి విద్యాలయంలో జరిగిన కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన, మలాలా 17వ ఏటే నోబెల్ శాంతి బహుమతి పొందిందని, బాలికల విద్య కోసం ఆమె జీవితాన్ని అంకితం చేశారన్నారు. సభాధ్యక్షుడు డా. యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ చదువే జీవితాన్ని మార్చగల శక్తి అని అన్నారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు. విద్యావేత్త కె. సంజీవరెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య, హుజురాబాద్**

బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ మంత్రివర్గం నిర్ణయం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శనివారం హుజురాబాద్ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద యూత్ కాంగ్రెస్ నాయకులు సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్ ల చిత్రపటానికి పాలాభిషేకం జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిసి లకు తగిన న్యాయం చేయాలని రాహుల్ గాంధీ సూచనల మేరకు సిఎం రేవంత్ రెడ్డి 42 శాతం రిజర్వేషన్లు బిసిలకు ఇవ్వడం చారిత్రాత్మకమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బిసిలకు తగిన న్యాయం చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పంజాల అరవింద్



గౌడ్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు చిన్నాల శ్రీకాంత్, నియోజకవర్గ కార్యదర్శి సందీప్, రాకేష్ రెడ్డి, బొంకూరి కుమార్ యాదవ్, దూడ శ్రీకాంత్, నాయకులు రంజిత్ రెడ్డి, కుమ్మరి ప్రశాంత్, కాటిపల్లి అజయ్, మోరే అజయ్, మాట్ల రాజేష్, శనిగరపు దినేష్, సంపత్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మాపూర్‌లో బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

**సూర్య తిమ్మాపూర్**



తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయంపై తిమ్మాపూర్‌లో కాంగ్రెస్ శ్రేణులు శనివారం ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నాయి. కరీంనగర్–హైదరాబాద్ జాతీయ రహదారిపై పటాసులు కాల్చి, స్వీట్లు పంచి, రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్ మాట్లాడుతూ, బీసీలకు న్యాయం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం గట్టిగా నిలబడిందని, రిజర్వేషన్ అమలు చారిత్రాత్మకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్ఎల్ గౌడ్, సరిత, రాజేందర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, రాజిరెడ్డి, చెన్నబోయిన రవి, బీసీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాకతీయ పాఠశాలలో బోనాల పండుగ వేడుకలు

**సూర్య కరీంనగర్**



కట్టరాంపూర్‌లోని కాకతీయ స్మార్ట్ కిడ్స్ పాఠశాలలో శనివారం బోనాల పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, మాజీ ఉపమేయర్ చల్లా స్వరూప రాణి, మాజీ కార్పొరేటర్ ఆకుల నర్మదా ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారి చిత్రపటానికి పూజలు నిర్వహించారు. పండుగ సందర్భంగా విద్యార్థుల మధ్య వ్యాసరచన పోటీలు, ర్యాలీ, నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పోతరాజుల వేషాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. యూత్ కాంగ్రెస్, NSUI సభ్యులు బోనాల ర్యాలీలో పాల్గొన్నారు. పాఠశాల కరస్పాండెంట్ గున్నాల క్రాంతి కుమార్ మాట్లాడుతూ, ఈ వేడుకల ఉద్దేశ్యం తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పట్ల పిల్లల్లో అవగాహన పెంచడమేనన్నారు.




కార్యక్రమంలో ప్రిన్సిపల్ అర్చన, ఇంచార్జి పెద్ది సందీప్, అధ్యాపక బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి దేవాలయ నిర్మాణంకు సహకరించండి

**- ప్రణవ్‌ను కోరిన ముదిరాజ్ కులస్తులు**

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం కొండపాక గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పెద్దమ్మ తల్లి దేవాలయం నిర్మాణం ముదిరాజ్ కులస్తులు కొంత వరకు సొంత ఖర్చులతో నిర్మాణం చేసుకున్నారు. శ్రావణమాసంలో జరిగే పెద్దమ్మ తల్లి జాతర కోసం గుడి పూర్తి నిర్మాణం కొరకై హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబులు కలిసి వివరాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన సానుకూలంగా స్పందించి గుడి నిర్మాణానికి అయ్యే ఖర్చులో తమ వంతుగా సహాయం చేస్తానని మాట ఇచ్చాడు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి డైరెక్టర్ మాదాసు సునీల్, గ్రామశాఖ కార్యదర్శి మ్యాడగొని శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఆవాల రామకృష్ణ, కలవేని సంపత్, రవి కుమార్, గోపి, సమ్మయ్య, సారయ్య, శ్రీనివాస్, సుక్కయ్య, రాజయ్య, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

**- చొప్పదండి సీఐ ప్రదీప్ కుమార్**

**సూర్య, చొప్పదండి**




యువత మంచి ఆలోచన సరళి పెంపొందించుకోవాలని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని చొప్పదండి సీఐ ప్రదీప్ కుమార్ పిలుపు ఇచ్చారు. రాగంపేటకు చెందిన యువకుడు చెడు వ్యాసనా లకు బానిసై దొంగగా మారిన నేపథ్యంలో సీఐ యువతకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువతను సన్మార్గంలో నడిపించే విదంగా తల్లిదండ్రులతో పాటు గ్రామ పెద్దలు కృషి చేయాలని సూచించారు. గ్రామాలలో, ప్రధాన కూడళ్లలో గ్రామ ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, సంఘాల సహకారంతో తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

### ఆ వైద్యాధికారిని చూసి బెంబేలెత్తిపోతున్న

# ‘ఖని’ ప్రైవేటు ఆసుపత్రుల నిర్వాహకులు

- సీఎం రిలీఫ్ ఫండ్‌కు సంబంధించిన పత్రాలను తనిఖీ చేసిన డిఅండ్ఎంహెచ్ఓ
- రాహుల్ ఆసుపత్రిలో రికార్డులు అందుబాటులో లేకపోవడంతో ఆ ఆసుపత్రికి ప్రభుత్వ అనుమతులు కూడా లేవు
- జిల్లా వైద్యాధికారి అన్న ప్రసన్న కుమారి

**సూర్య-గోదావరిఖని**

రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఇబ్బడి ముబ్బడిగా ఉన్నటువంటి ప్రైవేటు ఆసుపత్రుల్లో ఒకటి రెండు మినహా దాదాపు మిగతా ఆసుపత్రుల్లో కనీస సౌకర్యాలు లేవు అనేది బహిరంగ రహస్యం. డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ గా అన్న ప్రసన్న కుమారి బాధ్యతలు తీసుకున్న తర్వాత ఆసుపత్రుల నిర్వహణ విషయంలో ఆమె ఎటువంటి రాజీ పడకుండా, నిబంధనల ప్రకారం ఆసుపత్రులు ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఇటీవల పట్టణంలోని ఓ ఆసుపత్రిలో చట్ట వ్యతిరేకంగా లింగ నిర్ధారణ పరీక్షలు జరుగుతున్నాయనే ఫిర్యాదు మేరకు తనిఖీ కోసం వెళ్లిన ఆమెపై ఆ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, ఇక్కడి ఐఎంఏ కు చెందిన కొంత మంది వైద్యులు దురుసుగా ప్రవర్తించడమే కాకుండా, ఆమె విధులకు ఆటంకం కలిగించారు. ఈ విషయాన్ని పక్కన పెడితే శనివారం జిల్లా వైద్యాధికారి ప్రసన్న కుమారి పట్టణంలోని పలు ఆసుపత్రులను తనిఖీ చేస్తున్నారనే విషయాన్ని తెలుసుకున్న ఇక్కడి ప్రైవేట్ ఆస్పత్రుల నిర్వాహకులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. మళ్లీ ఎవరి ఆసుపత్రిని తనిఖీ చేస్తారో.. ఎవరికి జరిమానాలు విధిస్తారో.. లేక చట్టపరమైన చర్యలు తీసుకుంటారో అనే ఆందోళన వారిలో మొదలైంది. కానీ సమాజంలోని బడుగు బలహీన వర్గాల ప్రజలు, తెల్లకార్డుదారులు, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారు ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స తీసుకున్న అనంతరం వాటికి సంబంధించిన బిల్లులను సీఎంఆర్ఎఫ్ (ముఖ్య మంత్రి సహాయ నిధి)కి దరఖాస్తు చేసుకుంటారు. ఆ దరఖాస్తులను పరిశీలించిన సదరు అధికారులు వైద్య చికిత్స కోసం కొంత మేర ఆర్థిక సహాయాన్ని అందించడం జరుగుతుంది.



అయితే గోదావరిఖని పట్టణానికి చెందిన రాహుల్ హాస్పిటల్, సిగ్మా హాస్పిటల్, శ్రీ మమతా హాస్పిటల్, స్టార్ మౌంట్ హాస్పిటల్ వారు కొంతమంది నిరుపేద రోగులకు వైద్యం చేయగా ఆ రోగులు ముఖ్యమంత్రి సహాయ నిధి కి దరఖాస్తు చేసుకున్నారు. అయితే ఆ నిరుపేదలు దరఖాస్తు చేసుకున్న వాటికి సంబంధించిన రికార్డులను పరిశీలించాలంటూ జిల్లా అధికారికి ఉన్నతాధికారాల నుండి ఆదేశాలు వచ్చాయి. దీంతో సదరు ఆసుపత్రుల రికార్డులను తనిఖీ చేసేందుకు వచ్చిన జిల్లా వైద్యాధికారి అన్న ప్రసన్నకుమార్ కి రాహుల్ ఆసుపత్రిలో చేదు అనుభవం ఎదురైంది. సదరు ఆ ఆసుపత్రి వైద్యుడు, నిర్వాహకుల కోసం గంటలు తరబడి ఎదురు చూడాల్సి వచ్చింది. ఆమె రాహుల్ ఆసుపత్రిలో సదరు వైద్యుడు కోసం ఎదురు చూస్తున్న సమయంలో విద్యుత్ సరఫరా నిలిచి పోయినప్పటికీ ఆ చీకటిలోనే, చెమటలు కారుతుండగా ఎదురు చూసి చివరికి ఆ వైద్యుడు రాకపోవడంతో వెనుదిరిగారు. ఇదిలా ఉండగా రాహుల్ ఆసుపత్రి వారు ప్రభుత్వం నుంచి తీసుకోవలసిన అనుమతులు ఏవి కూడా తీసుకోకుండానే ఆసుపత్రి నిర్వహిస్తున్నారని డిఅండ్ఎంహెచ్ఓ వెల్లడించారు. తదుపరి సిగ్మా ఆసుపత్రికి రికార్డులను పరిశీలించగా 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రికార్డులు అందుబాటులో లేకపోవడంతో, ఇదేమిటని ఆ నిర్వాహకులను ప్రశ్నించగా, తాము కొత్తగా ఈ ఆసుపత్రిని తీసుకోవడం జరిగిందని, పాత వారు తమకు రికార్డులు ఇవ్వలేదని తప్పించుకున్నారు. ఇక శ్రీ మమత ఆసుపత్రి, స్టార్ మౌంట్ ఆసుపత్రి కి సంబంధించిన రికార్డులు అన్నీ కూడా సజావుగా ఉన్నట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి అన్న ప్రసన్న కుమారి ‘సూర్య’ తో మాట్లాడుతూ గోదావరిఖని పట్టణంలోని కొన్ని ఆసుపత్రులను చూస్తే అసలు ఇక్కడ రోగులకు వైద్యం ఏ విధంగా చేస్తున్నారో అర్థం కావడం లేదని, కొన్ని ఆసుపత్రుల్లో కనీస పారిశుధ్య నిర్వహణ లేకుండా పోవడం బాధాకరమని అన్నారు. ఆసుపత్రులు బ్యాక్టీరియా, వైరస్లు, ఇతర సూక్ష్మక్రిములకు నిలయాలని, పరిశుభ్రత పాటించడం ద్వారా, ఈ సూక్ష్మక్రిములు ఆ ఆసుపత్రికి వెళ్లే వారికి కూడా హాని చేస్తాయని, కొత్త రోగాలను కొని తెచ్చుకోవడం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆ రోగాలను తగ్గించడానికి ఇబ్బడి ముబ్బడిగా యాంటీబయాటిక్స్ ఉపయోగించడం ద్వారా ఆ రోగులు ఇంకా జబ్బుల బారిన పడి ప్రాణాల వీధికి తెచ్చుకునే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఆస్పత్రుల నిర్వాహకులు కచ్చితంగా పారిశుధ్య నిర్వహణ ను పకడ్బందీగా నిర్వహించాలని, రోగులను, ఆసుపత్రులకు వచ్చే సామాన్య ప్రజలను ఇన్ఫెక్షన్ల నుంచి కాపాడాలని కోరారు. మొత్తానికి జిల్లా వైద్యాధికారి గోదావరిఖని పట్టణానికి వచ్చిందంటే చాలు ప్రైవేటు ఆసుపత్రుల నిర్వాహకుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని, ఇంత అధ్వాన్నంగా ప్రైవేటు ఆసుపత్రులు ఉన్నాయా అంటూ పలువురు చర్చించుకోవడం కనిపించింది.

# ఓదెలలో నూతన న్యాయస్థానం ప్రారంభోత్సవం...

### - నేడు కొలువు ధీరనున్న న్యాయమూర్తి - రెండు మండలాల ప్రజల హర్షం
### - కక్షి దారులకు సత్వర న్యాయం

**సూర్య ఓదెల**

ఓదెల మండల కేంద్రంలో జూనియర్ సివిల్ జడ్జ్ కం జ్యుడీషరీ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు ను హైకోర్టు జడ్జిలు జస్టిస్ కె లక్ష్మణ్, జస్టిస్ ఎన్.వి. శ్రావణ్ కుమార్, జస్టిస్ ఈ.వి. వేణు గోపాల్, జస్టిస్ కార్తిక్, జస్టిస్ జై శ్రీనివాస రావు చేతుల మీదుగా ప్రారంభోత్సవం. ఎన్నో రోజుల నిరీక్షణ తర్వాత న్యాయస్థానం ప్రారంభో త్సవం కావడంతో రెండు మండలాల ఓదెల, కాల్వ శ్రీరాంపూర్ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సుల్తానాబాద్ కోర్టుకు వెళ్లడానికి దూర భారంతో పాటు, రవాణా సమస్యలతో సమ యానికి చేరుకోలేక కక్షి దారులు ఎన్నో పాట్లు పడేవారు. దాంతోపాటు సుల్తానాబాద్ న్యాయ స్థానం పరిధి ఎక్కువగా ఉండడంతో కేసుల సంఖ్య అధికమై చాలా రోజులు కేసుల పెండింగ్ ఉండి విచారణలో జాప్యం జరిగేది వీటన్నిటికీ ఓదెల లో న్యాయస్థానం ఏర్పాటుతో సమస్యలకు పరిష్కారం లభించింది. సుల్తానాబాద్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి గణేష్,బార్ అసోసియేషన్ అధ్యక్షులు తిరుపతిరెడ్డి వారం రోజుల పైగా దగ్గరుండి స్థానిక అధికారు లతో ఏర్పాట్లు పూర్తి చేయించారు. ప్రారంభోత్స వానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత, జ్యుడిషరీ అధికారులు, సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మేకల తిరుపతిరెడ్డితో పాటు న్యాయవాదులు తదితరులు హాజరుకానున్నారు. నాయకుల కృషి ఫలితం, సంవత్సరం క్రితం మాజీ సర్పంచ్ గోవిందుల ఎల్ల స్వామి, అడ్వకేట్ అంబాల రాజు వివిధ గ్రామాల సర్పం చ్‌లు, నాయకులు హైకోర్టు లో ఓదెల న్యాయస్థానం ఏర్పాటు కోసం ఎంతో శ్రమించారు. వారి శ్రమకు, పట్టుదలకు స్పందించిన హై కోర్టు కక్షిదారుల సౌలభ్యం కోసం అనుమతులతో పాటు కావలసిన భవనము, మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని స్థానిక అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. మారుమూల మండలం ఓదెలలో కోర్టును సాధించిన వారి కృషి, పోరాటానికి ప్రజలు అభినందనలు తెలుపుతున్నారు.

## తైక్వాండో పోటీల్లో అకాడమీకి విద్యార్థికి సిల్వర్ మెడల్

**సూర్య కరీంనగర్**

గత నెల 23 నుండి 25 వరకు హరిద్వార్,ఉత్తరాఖాండ్‌లో జరిగిన జాతీయ స్థాయి తైక్వాండో పోటీల్లో ఏడు రాష్ట్రాల క్రీడాకారులతో పోటీ పడి కరీంనగర్ సూర్య తైక్వాండో అకాడమీకి చెందిన పెద్ది పార్థు సిల్వర్ మెడల్ సాధించాడు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్, సప్తగిరి వాకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెద్ది పార్థును,కోచ్ పెండ్లి రాజేందర్ ను సన్మానించారు. వాకర్ అసోసియేషన్ అధ్యక్షులు కోటేశ్వర్ రావు, కార్పొరేటర్ బుచ్చిరెడ్డి అభినందించారు. జాతీయ స్థాయిలో ప్రతిభ చాటిన



పార్థు భవిష్యత్తులో ఇంకా మెరుగైన విజయాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కొండం అంజిరెడ్డి, ఎ.శ్రీనివాస్, మహేష్, సత్యనారాయణరాజు, నర్సింగోజు, రామకృష్ణ, హనుమంత రాజు, సత్యనారాయణరెడ్డి, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి అడ్లూరినీ కలిసిన నాయకులు

**సూర్య కరీంనగర్**



హైదరాబాద్ లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నివాసంలో జగిత్యాల జిల్లా కాంగ్రెస్ సమీక్ష జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్ అధ్యక్షతన, కరీంనగర్ ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ ఇంచార్జ్ MLC అద్దంకి దయాకర్, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, పిసిసి జనరల్ సెక్రెటరీ కత్తి వెంకటస్వామి, పిసిసి రాష్ట్ర కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ కాంగ్రెస్ పార్టీ సంస్థత ఎన్నికలపై సమీక్ష నిర్వహించడం జరిగినది.

## ఇందిరమ్మ నమూనా గృహం ప్రారంభం

- వీర్నపల్లిలో పలు పనుల పరిశీలించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలో గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన ఇందిరమ్మ నమూనా గృహాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వీర్నపల్లి మండల కేంద్రంలో చేపడుతున్న రహదారి పనుల పరిశీలించారు.అనంతరం రంగంపేట గ్రామ శివారులోని జంపన్న వాగును సందర్శించి, పూడిక తీసి, నీరు నిలువుండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈజీఎస్ లో భాగంగా అభివృద్ధి చేసి, మౌలిక సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. అందుబాటులో ఉన్న మైదానాన్ని అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు.కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కె.కె మహేందర్ రెడ్డి,ఎస్పీ మహేష్ బి గితే, మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్,మండల ఉపాధ్యక్షుడు పని శివరామ కృష్ణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు నాయక్, సెస్ డైరెక్టర్ మల్లేశం, తహశీల్దార్ ముక్తార్ పాషా, సీనియర్ నాయకులు కాంతయ్య, బానోతు రాజు నాయక్, దేశరాజు కుమార్, ఎస్టీసుల అధ్యక్షుడు హరిలాల్ నాయక్,మండల యూత్ అధ్యక్షుడు బొంగు తిరుపతి, మండల ప్రత్యేక అధికారి జిల్లా యువజన క్రీడల అధికారి రాందాస్, ఎంపీడీవో వాజిద్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసులో నిందితుల అరెస్ట్

- రిమాండ్‌కు తరలింపు
- వివరాలు వెల్లడించిన ధర్మపురి సీఐ రాంనరసింహా రెడ్డి

**సూర్య ధర్మపురి**



హత్య కేసులో నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ రామ్ నర్సింహారెడ్డి తెలిపారు.సర్కిల్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన హత్య వివరాలను వెల్లడించారు. ధర్మపురి మండలం ధోనూర్ గ్రామానికి చెందిన గొల్లెన రవి, గొల్లెన నాగరాజుల యొక్క కుటుంబాలు గత కొన్ని సంవత్సరాలు నుండి పక్క పక్కన నివసిస్తున్నాయి. ఈ రెండు కుటుంబాల మధ్య ఇంటి స్థలం గెట్టు విషయంలో తరచుగా గొడవలు జరుగుతుండేవి. అయితే ఈమధ్య మృతుడు గోల్లెన రవి కొత్త ఇంటి నిర్మాణం కొరకై పిల్లర్లు కూడా వేశాడు. అయితే గొల్లెన నాగరాజు, గొల్లెన రవి చేపడుతున్న ఇల్లు నిర్మాణం తప్పుగా కడుతున్నారని ఖని బండను వదిలిపెట్టి కట్టాలని రెండు మూడుసార్లు హెచ్చరించాడు. చెప్పిన వినకుండా ఇంకా ఇంటి నిర్మాణం కొనసాగిస్తు న్నాడని మనసులో పెట్టుకున్న నాగరాజు, ఈనెల 10న రాత్రి 8:30 సమయంలో గొల్లిన రవి, అతని భార్య లక్ష్మి, అతని కొడుకు విష్ణు లు ఇంటి నిర్మాణం కోసం మాట్లాడుకుంటున్న సమయంలో ఇంటి పక్కనే ఉన్న గొల్లెన నాగరాజు, అతని తల్లి అమ్మక్క, తండ్రి బక్కయ్యలు గోల్లెన రవిని చంపితే కానీ ఈ సమస్యకి పరిష్కారం దొరకదని తన ఇంట్లో నుంచి కత్తి తీస్కొని కోపంతో గొల్లెన రవి ఇంటికి వెళ్లి ఇంటి సరిహద్దు గొడవ ఉండగా మీరు ఎట్లా ఇంటి సరిహద్దు పక్క నుంచి పిల్లర్ గుంతలు తవ్వినారని గొడ వ పడుతూ తనతో తెచ్చుకున్న కత్తితో గొల్లెన రవిని కడుపులో పొడిచినాడు. రవి కొడుకు విష్ణుపై కత్తితో దాడి చేయగా అతడి చేయికి కోసుకు పోయింది. చికిత్స కోసం జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అప్పటికే రవి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. దర్యాప్తులో భాగంగా శనివారం నిందితులు గొల్లెన నాగరాజు, గొల్లెన అమ్మక్క, గొల్లెన బక్కయ్యలను అదుపు లోకి తీసుకొని వారి నుంచి హత్యకు ఉపయోగించిన కత్తిని స్వాధీనపరచుకొని నిందితులను మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ధర్మపురి ఎస్సై ఉదయ్ కుమార్, ఎస్సై రవికు మార్, పోలీస్ సిబ్బంది పులి రవి, రామస్వామి, రమేష్, రమేష్ నాయక్, రణధీర్, ఆరిఫ్, వెంకటయ్య, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# అట్టహాసంగా ఆల్ ఇండియా చెస్ పోటీలు ప్రారంభం

**- 600 మందికి పైగా క్రీడాకారులు హాజరు -పోటీలను ప్రారంభించిన డివైఎస్ఓ, ఒలంపిక్, ఉద్యోగుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు**

**-తొలిరోజు ముగిసిన నాలుగు రౌండ్ల పోటీలు**

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ వేదికగా జీనియస్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో డెమొక్రటిక్ చెస్ ఫెడరేషన్ సహకారంతో కరీంనగర్ లోని వీ కన్వెన్షన్ లో శనివారం 3వ ఆల్ ఇండియా జూనియర్, ఓపెన్ చెస్ చాంపియన్షిప్ 2025 పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలకు వివిధ ప్రాంతాల నుంచి సుమారు 600 మందికి పైగా క్రీడాకారులు హాజరయ్యారు. హాజరైన క్రీడాకారులకు స్విస్ లీగ్ పద్ధతిలో 8 రౌండ్ల వరకు పోటీలను నిర్వాహకులు ఏర్పాటు చేయగా తొలి రోజున నాలుగు రౌండ్ల వరకు పోటీలను నిర్వహించారు. అంతకుముందు ఈ పోటీలను జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి బి శ్రీనివాస్ గౌడ్, ఉద్యోగుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు దారం శ్రీనివాస్ రెడ్డి, సంగం లక్ష్మణ్ , తెలంగాణ ఒలంపిక్ సంఘం సంయుక్త కార్యదర్శి గసిరెడ్డి జనార్దన్ రెడ్డి లు హాజరై జ్యోతి ప్రద్యులను చేసి తొలి ఎత్తును వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరీంనగర్ అంటేనే క్రీడా



పోటీల నిర్వహణకు, క్రీడాకారులకు నిలయం అని అన్నారు. జాతీయస్థాయి చెస్ పోటీలకు ఆతిథ్యం ఇవ్వడం గర్వంగా ఉందని పోటీలను ఘనంగా నిర్వహిస్తున్న నిర్వాహకులను ఈ సందర్భంగా వారు అభినందించారు. చదరంగం క్రీడ విద్యార్థుల మెదస్సుకు పదను పెడుతుందన్నారు. చెస్ లో రాణించిన విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తారు అన్నారు. ప్రస్తుత కాలంలో విద్యార్థులందరూ విశ్వనాథన్ ఆనంద్, గుకేష్, ప్రజ్ఞానంద్, అర్జున్ ఎరగేసి, కోనేరు హంపి లాంటి మహోన్నత వ్యక్తులను స్ఫూర్తిగా తీసుకొని ఎదగాలని సూచించారు. పోటీల నిర్వాహకులు జీనియస్ అకాడమీ డైరెక్టర్ కోచ్ కంకటి అనూప్ కుమార్ మాట్లాడుతూ అందరి సహకారంతో కరీంనగర్ లో మూడవసారి ఆల్ ఇండియా స్థాయిలో పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లాలో చెస్ క్రీడకు క్రేజీ తెచ్చేందుకే ప్రతి సంవత్సరం పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు సుమారు లక్ష రూపాయల పైగా నగదు పురస్కారాలను అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీనియస్ చెస్ అకాడమీ వ్యవస్థాపకులు కంకటి కనకయ్య, కోఆర్డినేటర్ సృజన్ కుమార్, చీఫ్ ఆర్బిటర్ బొల్లం సంపత్, ఉష టేబుల్ టెన్నిస్ క్రీడా సంఘాల కార్యదర్శులు భార విద్యాసాగర్, దారం గౌతమ్ రెడ్డి, జిల్లా ప్రైవేట్ వ్యాయామ విద్య ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు శ్రీధర్ గౌడ్ లతోపాటు నూనె సాయి కృష్ణ, తాటిపల్లి సతీష్ బాబు, క్రీడాకారులు, తల్లిదండ్రులు , పీ ఈ టీ లు తదితరులు పాల్గొన్నారు

## ఎంపీపీఎస్ పాఠశాలకు ఎస్డిఎఫ్ నిధుల మంజూరు చేసిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు

**సూర్య కోరుట్ల రూరల్**




మండలంలోని ధర్మారం గ్రామం లో గల ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి పనుల కోసం స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ నుండి 3 లక్షల రూపాయల నిధులను మంజూరు చేసినట్లు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థులకు కావలసిన అన్ని సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందని కావున ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు అలాగే విద్యార్థుల సౌకర్యార్థం మధ్యాహ్న భోజనం ఉచిత పార్టీ పుస్తకాల యూనిఫాంల పంపిణీ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందన్నారు కావున విద్యార్థులు ప్రభుత్వ అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయిలో నీట్ ర్యాంక్ సాధించిన అవినాష్‌కు ఘన సన్మానం

**- గంభీరావుపేట మండల ముదిరాజ్ సంఘం తరఫున అభినందనలు**

**సూర్య గంభీరావుపేట**



మండల కేంద్రానికి చెందిన అరిగే రమేష్-లత ల కుమారుడు అరిగే అవినాష్ నీట్ (నీట్) పరీక్షలో రాష్ట్ర స్థాయిలో 1456వ ర్యాంకు సాధించి మండలానికి గర్వకారణంగా నిలిచాడు. ఈ సందర్భంగా గంభీరావుపేట ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు చాత్రబోయిన లక్ష్మణ్ ఆధ్వర్యంలో మండల సంఘం తరపున శనివారం ఘనంగా సన్మానం చేశారు. సంఘం సభ్యులు అవినాష్ కు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఈ కార్యక్రమానికి సంఘ మండల అధ్యక్షులు ఛత్రబోయిన లక్ష్మణ్ ముదిరాజ్ అధ్యక్షత వహించగా సంఘ ప్రతినిధులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు హాజరయ్యారు. ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు పర్శ హన్మాండ్లు మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు లక్ష్మణ్ మాట్లాడుతూ,అవినాష్ లాంటి యువత విజయాలు సాధించడం వల్ల సామాజిక సమూహానికి మానసిక బలాన్నిస్తుంది. అతడి సాధన యువతకు ప్రేరణగా నిలుస్తుంది," అని పేర్కొన్నారు.

**- అవినాష్ మాట్లాడుతూ**

నిరంతర కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శనం, తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్లే ఈ స్థాయికి చేరగలిగాను. నా తదుపరి లక్ష్యం మెడికల్ సీటు పొందడం, వైద్య రంగంలో సేవలందించడం," అని తన భావనలు పంచుకున్నాడు. ముదిరాజ్ సంఘం తరపున ప్రత్యేకంగా శాలువాతో కప్పి, సన్మానం చేశారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకుడికి నాయకులు పరమార్శ

**సూర్య, ఇల్లంతకుంట**



కాంగ్రెస్ మండల పార్టీ నాయకుడుఎండి జమాల్ తండ్రి నసీరుద్దిన్ ఇటివల మృతి చెందారు. శనివారం వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపిపిలు వుట్కూరి వెంకట రమణా రెడ్డి,గుడిసే అయిలయ్య, మాజీ మార్కెట్ కమీటీ చైర్మన్ మామిడి సంజీవ్,మాజీ వార్డు సభ్యుడు చిట్టి ప్రదీప్ రెడ్డి, కీసరి కనుకయ్య, పరామర్శించి ప్రగాఢ సాముభుతి తెలిపారు.

## పేద మధ్య తరగతి ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

**- ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రజలను ప్రభుత్వం ఆదుకుంటుంది**

**- కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు**

**సూర్య కోరుట్ల రూరల్**



పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఆనారోగ్య సమస్య వల్ల ఆర్థిక ఇబ్బందుల పాలవుతున్న పేద మధ్య తరగతి ప్రజలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి, సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకుంటుందని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తెలిపారు కోరుట్ల పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గంలోనీ కోరుట్ల పట్టణ మండలానికి సంబంధించిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ జువ్వాడి నర్సింగరావు లు విచ్చేసి పందొమిది లక్షల నలుపది ఆరు వేల ఐదువందలరూపాయల విలువ గల నలుపై ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి తో కలిసి పంపిణీ చేశారు. అనంతరం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేద మధ్య తరగతి ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని అందులో భాగంగానే ప్రజలకు అనారోగ్య సమస్య వల్ల బాధపడుతున్న వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు ఆసుపత్రిలో చికిత్స కోసం ఖర్చైనా వైద్య ఖర్చులను ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా అందజేయడం జరుగుతుందని ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు ఈకార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తోపాటు కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నాల అంజిరెడ్డి, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల పరామర్శ

**సూర్య - కథలాపూర్**



మండలంలోని దూలూరు గ్రామం లో శనివారం బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు మల్యాల మారుతి మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు. దీనవేని మురళి తల్లి ఇటీవల ఆనారోగ్యంతో చెందారు. ఆయనకు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్త పరిచారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు చందనగిరి రాజేష్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు కథలాపురం మహేశ్, కాసోజీ ప్రతాప్ , మల్యాల శ్రీకర్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి బీసీలమంతా రుణపడి ఉంటాం

**- యువజన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు- ఏనుగుల ప్రశాంత్ కుమార్**

**సూర్య బోయినపల్లి..**



దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా బీసీలకు 42 శాతం రాజకీయ ఉద్యోగ రంగాలలో రిజర్వేషన్లు కల్పించినందుకు బీసీలమంతా కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటామని ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ అధినాయకుడు రాహుల్ గాంధీ,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం , కాంగ్రెస్ ప్రభుత్వం మాట నెరవేర్చుకున్నార న్నారు,బీసీల హృదయాల్లో చిరస్థాయిగా వారి స్థానం ఉంటుందన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలందరూ మాకుమ్మడిగా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఘన విజయం అందించాలన్నారు.32 శాతం ఉన్న బీసీ రిజర్వేషన్లను 23 శాతానికి తగ్గించి బీసీల నడ్డి విరిచిన బీ.ఆర్.ఎస్ పార్టీని పాతాళంలోకి తొక్కాలన్నారు.బీజేపీ పార్టీ బీసీలను కేవలం ఓట్లు వేసే యంత్రాలుగా చూసి కేంద్రంలో గద్దెనెక్కి బీసీలపై కపట ప్రేమ చూపిస్తుందని ఆరోపించారు.దమ్ముంటే దేశవ్యాప్తంగా బీసీ రిజర్వేషన్లను అమలు చేసి చూపించాలని డిమాండ్ చేసారు.

## ఘనంగా చిలుముల రాకేష్ జన్మదిన వేడుకలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



తెలంగాణ ఉద్యమ నాయకుడు చిలుముల రాకేష్ జన్మదిన వేడుకలను మేడుదుల రాజకుమార్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజకుమార్ మాట్లాడుతూ రాకేష్ తెలంగాణ కోసం కేసీఆర్, కేటీఆర్ తో కలిసి ప్రజల కోసం, ఉద్యమ సందర్భంలో ఎన్నో కేసులు కాగా జైలుకెళ్ళిన సందర్భాలు ఎన్నో ఉన్నాయన్నారు. కెసిఆర్ నాయకత్వంలో టీఎస్ టీఎస్ చైర్మన్ గా పనిచేసిన రాకేష్ కేసీఆర్ నాయకత్వం లోనే నిత్యం పనిచేస్తున్న రాకేష్ రాబోయే కాలంలో బీసీ నాయకత్వంలో ప్రజా క్షేత్రంలో మరెన్నో పదవులు రావాలని దేవున్ని ఆశిస్తూ కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ మండల నాయకులు, యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

# బిసి రిజర్వేషన్ పెంపుతో సంబరాలు

**సూర్య,రాయికల్**

బిసి రిజర్వేషన్ పెంపుతో నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మోర హన్మండ్లు మాట్లాడుతూ రాయికల్ పట్టణంలోని స్థానిక ప్రెస్ క్లబ్‌లో స్థానిక మండల పట్టణ బిసి తదితర సామాజిక వర్గాల నాయకులు ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా పురపాలక సంఘం మాజీ చైర్మన్ మోర హన్మం డ్లు మాట్లాడుతు దేశంలో అత్యధిక శాతం ఉన్న బీసీ రిజర్వేషన్ 42 శాతం పెంచి, రాజ్యాంగ బద్ధంగా ఉండాలంటే ఎస్టి లకు 12 శాతం ఎస్సి లకు, 10 శాతం బిసిలకు,22 శాతం రిజర్వే షన్స్ మొత్తం యాభై శాతం మించడంతో హెూమ్ శాఖ పార్లమెంట్ లో ప్రవేశ పెట్టి,బిల్లు ఆమోదించి రాజ్యాంగంలో తొమ్మిదవ షెడ్యూల్లో చేర్పినట్లు అయితే బిసిలకు రిజర్వేషన్ అవకాశం ఉందని,సుప్రీం కోర్ట్ మూడు నెలల్లోపు ఎన్నికలు జరపాలి చెప్పింది ఇంతలో బీసీ రిజర్వేషన్స్ 42 శాతం రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్స్ అమలు పరచాడానికి ఒక ఆర్డినెన్స్ ద్వార చెయ్యాలని చూడగా గతంలో అనేక ఇతర రిజర్వేషన్స్ పెంపు ఆర్డినెన్స్‌లు కోర్టులు వీగిపోయా ప్రమాదం ఉన్నందున క్వావేట్ కూడ వెస్తున్న,రేవంత్ రెడ్డి ప్రభుత్వంకు ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కు ప్రత్యేకకృతజ్ఞతలు తేలిపారు.

**- రాయికల్ పురపాలక సంఘం గూర్చి**

రాయికల్ పురపాలక సంఘం 15 కోట్ల నిధులు



మంజూరు చేయించి,వాటి పనుల అభివృద్ధిని కూడ పరిశీస్తున్నారు గతంలో నూతన పురపాలక సంఘం ఆనాటి ప్రభుత్వం 25 కోట్ల నిధులు మంజూరు చెయ్యగా అనేక అభివృద్ధి పనులు కుల సంఘ భవనాలు నిర్మిస్తుండగా, 6 కోట్ల 32 లక్షల రూపాయలను ప్రభుత్వం ఆపడం జరి గింది. ఈ ప్రభుత్వం వచ్చాక ఎమ్మెల్యే సంజయ్ ఈ ప్రభుత్వం తోని కలసి నడవాలని నిర్ణయించు కున్నాక ఇట్టి ఎమ్మెల్యే దృష్టికి తీసుకపోగా ఆగి పోయిన ఆరుకోట్ల ముప్పైరెండు లక్షల రూపా యలు వెనక్కు తీసుకురావడంతో ఇప్పుడు జరు గుతున్నా అభివృద్ధి పనులు అన్ని అట్టి నిధులేనని అన్నారు రిజిష్ట్రేషన్ శాఖ పురపాలక సంఘం ఇవ్వవలసిన రిజిస్ట్రేషన్స్ శాఖ నిధులు జనరల్ ఫండ్ ఒకకోటి నాలుభైయేదు లక్షల రూపాయలు రాగ దాంతో పెండింగ్ లో ఉన్న గౌరవ వేతనం రావడం పట్ల అయన ఎమ్మెల్యే సేవలను గుర్తు చేస్తున్నారు అనంతరం మండల బిసి నాయకులు కోల శ్రీనివాస్ మాట్లాడుతు ముఖ్యంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు ఏర్పాటు చేసారని మహిళలకు ఉచిత బస్సు,ఉచిత కరెంట్ లతో పాటు తెలంగాణ అనేక సంవత్సరాలుగా నిరీక్షిస్తున్న అర్హులైన పేదలందరికి రేషన్ కార్డు మంజూరు చేసారని అనేక మంది పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయబోతున్న గతంలో ఏ ప్రభుత్వం చెయ్యలేని బిసిలకు 42 శాతం రిజర్వేషన్స్ అమలు చేయుటకు నిర్ణ యం తీసుకున్న ప్రభుత్వానికి కృతజ్ఞలు తెలి యజేసారు ఈ ప్రాంతంలో స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కూడ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కలసి రాయికల మండలాన్ని మరింత అభివృద్ధి చెయ్యడం జరుగుతుంది అని ఈ జి ఎస్ ద్వార నాలుగు కోట్ల నిధులు తీసుకవచ్చి గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు తోడ్ప డ్డారని దాంతోపాటు మూడు కోట్ల రూపాయల ఎస్సి ఎస్టీ సబ్ ప్లాన్ పనులు తీసుకవచ్చి దళిత ఎస్టీ ల అభివృద్ధికి తోడ్పడమే కాకుండ ఉమ్మడి కరీంనగర్ వ్యాపంగా పల్లె దవాఖాన 16 మంజూరైతే అందులో పదిహేను నియోజకవ ర్గానికి తెచ్చి ప్రజ ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇచ్చారని ఈ మధ్య కాలంలో గ్రామాలలో కుల సంఘాలకోసం ఎడి ఏప్ ద్వార కుల సంఘాలకు ఇవ్వడం జరిగింది వారికీ మరియు ప్రభుత్వానికి ధన్యవాదులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గన్నె రాజారెడ్డి పాక్స్ చెర్మన్ ఏనుగు మల్లారెడ్డి మ్యాక ల శాంతారావు,బెజ్జంకి మోహన్ పుప్పోజి మహేందర్ బాబు,జక్కుల చంద్రశేఖర్, పళ్ళి కొండ గంగాధర్,రవిందర్ రెడ్డి,మల్లేష్,చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## సిపిఆర్ పై ఆర్.ఎం.పి పీ.ఎం.పీలకు శిక్షణ

**సూర్య కోరుట్ల ప్రతినిధి**



సీపీఆర్‌పై అందరికి అవగాహన కల్పించినపుడే ప్రజలను గుండెపోటు నుంచి రక్షణ కల్పించ గలుగుతామని ఐఎంఏ రాష్ట్ర నాయకులు డాక్టర్ అనుప్ రావు అన్నారు. శనివారం కోరుట్ల పట్టణంలోని రెనె హాస్పిటల్ వారు ప్రథమ చికిత్స చేస్తున్న ఆర్.ఎం.పి పీ.ఎం.పీ.లకు సీపీఆర్‌పై శిక్షణ కార్యక్రమాన్ని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ రేగొండ రాజేష్ మాట్లాడుతూ ఇటీవల గుండెపోటుతో పలువురు మరణించడం బాధాకర మని, దీనిద్వారా ఎవరు మృతి చెందవద్దనే ఉద్దేశంతో ఆర్ఎంపి పిఎంపీ లకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని అన్నారు. సీపీఆర్‌పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉన్నప్పుడే కార్డియాక్ (గుండెపోటు) మరణాలు చాలా వరకు అదుపులోకి వస్తాయన్నారు. సీపీఆర్ విధానం ద్వారా గుండెకు రక్త ప్రసరణ అందడం ద్వారా, నోటి ద్వారా ఆక్సిజన్ అందించడం వల్ల ప్రాణా లను రక్షించవచ్చన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉండి ప్రథమ చికిత్స నిర్వ హించే వారికీ సీపీఆర్ శిక్షణ ఇవ్వడం వలన ప్రజల ప్రాణాలు కాపాడే అవకాశం ఉందన్నారు. ప్రథమ చికిత్స నిర్వహించే ఆర్.ఎం.పి పి.ఎం.పీ. లు తమ పరిధికి మించి చికిత్సలు చేయరాదని సూచించారు. ఈ కార్యక్ర మంలో ఐఎంఏ రాష్ట్ర నాయకులు డాక్టర్ అనుప్ రావు, ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ రేగొండ రాజేష్, ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ అన్వేష్, డాక్టర్ సమీర్, ఆర్.ఎం.పి పి.ఎం.పి అధ్యక్షులు సందా శ్రీపతి, సిద్దిఖ్ అలీ, గౌరవ అధ్యక్షులు అబ్దుల్లా, కొక్కుల శ్రీనివాస్, సాంబారి అశోక్, రామ్మోహన్, గంగాధర్, అశోక్, నజీబ్ ఉల్లా పాల్గొన్నారు.

## జన విజ్ఞాన వేదిక కోరుట్ల వారి ఆధ్వర్యంలో డాక్టర్ రాపెల్లి రాజగంగారాం సంస్మరణ సభ

**సూర్య కోరుట్ల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో సి.ప్రభాకర్ గ్రంథాలయం ఆవరణలో డాక్టర్. రాపెల్లి రాజ గంగారాం కవి, రచయిత, వైద్యుడు అందరితో ప్రేమగా మాట్లాడేవారు కల్మషం లేని మనస్తత్వం గలవారు వైద్య సేవలో చాలా సౌమ్యుడిగా ఉండేవారంటూ వచ్చిన వ్యక్తులు పేర్కొంటూ నివాలు అర్పించినారు ఇట్టి కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు సిపిఐ సీనియర్ నాయకుడు చెన్న విశ్వనాథం, స్వేచ్ఛ సాహిత్య-సామాజిక సేవా సంస్థ వ్యవస్థాపకులు ప్రజాకవి రాస భూమయ్య, కవి వాటారి చిన్న రాజన్న, రాపెల్లి రాజ గంగారాం పెద్ద కుమారుడు డాక్టర్ శ్రీధర్, రాజ గంగారం చెల్లి జమున (అక్కెల సుశీల బొమ్మెన గ్రామం) రాజ గంగారాం తమ్ముడు డాక్టర్ రాపెల్లి రమేష్ ఊటు పెల్లి గ్రామం, వారి చిన్న తమ్ముడు రాపెల్లి లక్ష్మీనారాయణతో పాటు వారి బంధువులు జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.రాజయ్య, జాతీయ ఉపాధ్యక్షులు ఆముద లింగారెడ్డి, ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్, టీచర్ కవి కట్కోజ్వాల మనోహర చారి, కవి ఆర్మూర్ శ్యాంసుందర్, నేరెళ్ల రామకృష్ణ శాస్త్రి, బీడీ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుతారి రాములు, చంద్ర న్యూస్ రిపోర్టర్ సాంబార్ మహేష్, ఐ ఎఫ్ టి యు సి నాయకుడు చింతా భూమేశ్వర్, కవి రచయిత చిలుక రాజలింగం, డాక్టర్ సందా శ్రీపతి, ఏ ఐ టి యు సి నాయకుడు అందె వంశీకృష్ణ, ఏ ఐ ఎస్ ఎఫ్ నాయకుడు ఎండి సమీర్, సిపిఐ నాయకురాలు ఎన్నం రాధ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల ఆమోదం పట్ల హర్షం

**సూర్య, ఎల్లారెడ్డిపేట**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం కోసం రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలపడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకు న్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మటి నరసయ్య, బీసీ నాయకులు బందారి బాల్రెడ్డి, అనవేని రవి యాదవ్, నంది కిషన్ లు ఆధ్వర్యంలో శనివారం ఎల్లారెడ్డిపేట మండల కేం ద్రంలోని పాత బస్టాండ్ లో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ గౌడ్, పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ ఫ్లెక్సి ని ఏర్పాటు చేసి టపాసులు పేల్చి సంబ రాలు జరుపుకున్నారు. ఈ ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు సాహెబ్ జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు మర్రి శ్రీనివాసరెడ్డి డైరెక్టర్లు శెట్టి పెల్లి



బాలయ్య, సుదిద రాజేందర్, మెండే శ్రీనివాస్ యాదవ్, జి లక్ష్మారెడ్డి, మర్రి నారాయణరెడ్డి, తిరుపతి రెడ్డి పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు, మాజీ సర్పంచ్‌లు రవిందర్ గుప్తా, నాయకులు బానోత్ రాజు నాయక్ సంతోష్ గౌడ్, సీనియర్ నాయకులు పంది ర్ల లింగం గౌడ్, గిరిధర్ రెడ్డి, బందారి బాల్రెడ్డి, నంది కిషన్, రొడ్డ రామ చంద్రం, గుర్రపు రాములు, సంతోష్ గౌడ్, పందిర్ల శ్రీనివాస్, రఫీక్, ఎద్ల రాజ్ కుమార్, ఎల్లయ్య, దండు శ్రీనివాస్, తిరుపతి, దేవేందర్, పందిర్ల సుధాకర్ గౌడ్, సురేష్, రాజన్న, ఉప్పుల రవి, రామ్ సింగ్, గ్రామ శాఖల అధ్యక్షులు, సోషల్ మీడియా ప్రతినిధి ఇలియాస్ బాబా,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ ఎల్ రమణ

**- పదివేల రూపాయల ఆర్థిక సాయం**

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణంలోని 36వ వార్డు చెందిన రేవెల్ల రవీందర్ గౌడ్ ఇటీవల ఇజ్రాయిల్ దేశంలో గుండెపోటు తో మృతి చెందగా కరీంనగర్ స్థానిక సంస్థ ఎమ్మెల్సీ ఎల్. రమణ శనివారం మృతుని నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు రూ. 10వేల ఆర్థిక సాయం అందించారు. వెంట నాయకులు వొళ్లెం మల్లేశం, దయాల మల్లారెడ్డి, గంగిపెల్లి వేణుమాధవ్, నాగుల భాస్కర్ గౌడ్, గంగిపెల్లి శేఖర్, నాగుల శ్రీనివాస్ గౌడ్, గోడిసేల సిద్ధార్థ గౌడ్, సందరికారి ఆనందం, పెండెం గంగాధర్, రాపర్తి గణేష్, గట్ల శ్రీనివాస్, గంగిపెల్లి పవన్ కుమార్, కాసారపు శ్రీనివాస్ గౌడ్, గోడిసేల రవి గౌడ్, గాజుల సత్యనారాయణ, నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మేనేజర్ రామ్ భరోస్ మెహతో సేవలు గణనీయం

**సూర్య, సెంటినరీ కాలనీ**



మేనేజర్ రామ్ భరోస్ మెహతో సేవలు గణనీ యమని భూపా లపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి అన్నారు. జీఎం కార్యాలయంలో కొత్తగూడెం డైరె క్టర్(పి అండ్ పి)కార్యాలయానికి ఎస్ఓటు డైరెక్టర్‌గా బదిలీపై వెళ్తున్న కేటీకే-6 ఇంక్లైన్ గని మేనేజర్ రామ్ భరోస్ మెహతోని ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ఘనంగా శాలువాతో సన్మానించి పూల మొక్క ను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం కవింద్ర, ఏరియా ఇంజనీర్ ఎర్రన్న, ఐఈడీ ఎజీఎం ఎస్.జ్యోతి, సివిల్ ఎజీఎం వి.రవి కుమార్, గ్రూప్ ఏజెంట్ రవీందర్, ఏఎస్ఓ జి.ఎల్. ప్రసాద్, ఫైనాన్స్ డిజిఎం సి.జె.సురేఖ, పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, అన్ని గనుల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ బిల్లు పై కాంగ్రెస్ సంబరాలు

**సూర్య, కోరుట్ల ప్రతినిధి**



బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లుకు క్యాబినెట్ ఆమోదం తెల పడంతో కోరుట్ల పట్టణంలో కాంగ్రె స్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. కొత్త బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ప్రముఖుల చిత్రపటాలకు పాలా భిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ, సామాజిక న్యాయం కాంగ్రెస్ హయాంలోనే సాధ్యమని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లకు ఆయన ధన్యవాదాలు తెలి పారు.ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500 గ్యాస్ సిలిండర్, కొత్త రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, రైతులకు 9 కోట్ల రూపాయల రైతుబంధు, 21 వేల కోట్ల రుణమాఫీ, 3500 ఇంది రమ్మ ఇండ్ల ప్రొసిడింగ్‌లు హామీల అమలుకు ఉదాహరణలుగా నర్సింగ రావు పేర్కొన్నారు.కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, మండల అధ్యక్షుడు కొంతం రాజం, బీసీ సెల్ అధ్యక్షుడు గడ్డం వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

**సూర్య, కరీంనగర్**



స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించా లని తెలంగాణ ప్రభుత్వం తీసు కున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ, నగర కాంగ్రెస్ బీసీ సెల్ ఆధ్వర్యంలో ఇందిరా చౌక్‌లో శనివారం సంబ రాలు నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేసి, బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచారు.ఈ సందర్భంగా పిసిసి కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లపై బీజేపీ జాప్యం ఎందుకు చేస్తుందో ప్రజలకు వివరణ ఇవ్వాల న్నారు. డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్‌లో రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని అమలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని తెలిపారు. కార్య క్రమంలో నేతలు బోనాల శ్రీనివాస్, ఎండి తాజ్, గడ్డం విలాస్ రెడ్డి, ఎస్-ఎస్ మోసిన్, అహమ్మద్ అలీ, వంగల విద్యాసాగర్ పాల్గొన్నారు.

# బీసీలకు 42% రిజర్వేషన్లు: స్థానిక సంస్థల ఎన్నికలకు మార్గం సుగమం

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలో శనివారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు మేకల పరుశురాముల సూచనల మేరకు వీర్నపల్లి మండల అధ్యక్షులు పరమాల మల్లేశం యాదవ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు లైన్ క్లియర్ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఆర్డినెన్స్ తీసుకురావాలని కేబినెట్ నిర్ణయం స్థానిక సంస్థలలో పెరగనున్న బీసీల ప్రతిని ద్యేమ్ స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 సాధన రిజర్వేషన్ కల్పించేందుకు ఆర్డినెన్స్ తీసుకురావాలని రాష్ట్ర కేబినెట్ నిర్ణయించడంతో ఎవరు కోర్టును ఆశ్రయించకుంటే సెప్టెంబర్ నెల ఆఖరిలోగా గ్రామపంచాయతీ మండల జిల్లా పరిషత్ ఎన్నికలు పూర్తయ్య అవకాశాలు ఉన్నాయి స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధిం చిన నెల రోజుల్లో రిజర్వేషన్లు ప్రక్రియ పూర్తి చేసి సెప్టెంబర్ నెల వరకు ఎన్నికలు పూర్తి చేయాలని హైకోర్టు ప్రభుత్వానికి గడువు విధించిన విషయం తెలిసిందే అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బీసీ కుల గణన చేపట్టి విద్యా ఉద్యోగాలు స్థానిక సంస్థలు 42 శాతం ఇచ్చిన ఆమె మేరకు కుల గణనా చేపట్టి ఈ బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం పంపించారు ఆర్డినెన్ను గవర్నర్ ఆమోదం తెలిపితే ప్రభుత్వం ఇది రిజర్వేషన్ సంబంధించి జీవోను జారీ చేయనున్నది ఈ జీవోను సవాల్ చేస్తూ ఎవరు కూడా కోర్టును ఆశ్రయించకుండా ఉండేందుకు ముందస్తుగా కోర్టులో కెవి యాట్ దాఖలు చేయాలని నిర్ణయించింది 30% సీట్లను జనరల్ కు కేటాయించనున్నారు వాటిలో కూడా బీసీలు పోటీ చేసే తమ ప్రతినిధ్యాన్ని పెంచుకునే అవకాశాలు ఉన్నాయి బిజెపి పార్లమెంట్ ఎంపీలు ఎమ్మెల్యేలు వారందరూ కూడా బీసీల పక్షాన ఉండి పార్లమెంట్లో ఆమోదింప చేయాలని బిజెపి ప్రభుత్వానికి మేము తెలుపుకుంటున్నాము బీసీల పక్షాన ఉన్నటువంటి ప్రభుత్వాలను బీసీలు ఆదరిస్తారని నేను వారికి సూచిస్తున్నాను అదేవిధంగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డి కి రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కి వేములవాడ శాసనసభ్యులు ఆది శీనన్న కి ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోఆర్డినేటర్ కనమేని చక్రధర్ రెడ్డి కి సిరిసిల్ల జిల్లా ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి రాష్ట్ర ఎమ్మెల్యేలకు ఎమ్మెల్సీలకు అనుబంధ సంఘాలకు జిల్లా నాయకత్వానికి బీసీ 42 శాతం సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా బీసీ కుల బంధువులకు అందరికీ మండల పక్షాన ధన్యవాదాలు అదే మాదిరిగా బిసి జనరల్ స్థానాలు వస్తే బీసీల నుంచి వీర్నపల్లి మండలంలో జాతీయ బీసీ మండల అధ్యక్షులు ఫర్మాల మల్లేశం యాదవ్ గ్రామ గ్రామాన ప్రతి ఒక్కరిని వార్డ్ నెంబర్లను సర్పంచులను మరియు జెడ్పిటిసి గా కూడా మల్లేశం యాదవ్ బరిలో ఉంటాడు అందరిని బరిలో ఉంచుతాము అని నిర్ణయించుకోవడం జరిగింది బీసీ కుల బంధువులు అందరూ ఆదరించాలని వారికి విజ్ఞప్తి చేస్తున్నాము మన బీసీ ఓటు శాతాన్ని పెంచుకోవడం కోసం అందరూ ఏకధాటిగా రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు ఉపాధ్యక్షులు సీర్ల శ్రీనివాస్ ,సలహాదారుడు దేశ సత్తయ్య ,అధికార ప్రతినిధి నరేందర్ ,కోశాధికారి తిరుపతి, కార్యదర్శి ఆకుల మహేందర్, కళాకారుల మండల అధ్యక్షుడు నేరెళ్ల ముత్యం, కార్యవర్గ సభ్యులు పిట్ల రాజేశం ,దేశరాజ్, దేవయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వ్యాక్సిన్‌తో గర్భాశయ క్యాన్సర్‌కు చెక్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



సర్వైకల్ క్యాన్సర్ నివారణను వ్యాక్సిన్ తో చెక్ పెట్టవచ్చని, వ్యాక్సిన్ ప్రతి ఒక్కరికి చేరే విధంగా కృషి చేద్దామని ఐఎంఏ జగిత్యాల శాఖ అధ్యక్షులు డాక్టర్ గూడూరి హేమంత్ పిలుపునిచ్చారు.=స్థానిక ఐఎంఏ హాల్ లో శనివారం ఐఎంఏ జగిత్యాల శాఖ జగిత్యాల గైనకాలజీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సినేషన్ డ్రైవ్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ గూడూరి హేమంత్ మాట్లాడుతూ హెచ్ పి వి వ్యాక్సిన్ ద్వారా ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని ప్రతి మహిళ ఈ వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా క్యాన్సర్ నివారణకు తోడ్పడుతుందని పేర్కొన్నారు. గైనకాలజీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జి శ్రీలత మాట్లాడుతూ దేశంలో క్యాన్సర్ మరణాలు రోజురోజుకు పెరుగుతున్న సందర్భంలో సర్వైకల్ క్యాన్సర్ నివారణకు ప్రతి ఒక్కరూ వ్యాక్సిన్ తీసుకోవాలని, దాని ద్వారా క్యాన్సర్ నివారణ సాధ్యపడుతుందని పేర్కొన్నారు. 9 సంవత్సరాలు నిండిన నుండి 45 సంవత్సరాలు వచ్చేవరకు ప్రతి మహిళ ఈ వ్యాక్సిన్ తీసుకోవచ్చునని తెలిపారు.ఐఎంఏ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జగిత్యాల ఐఎంఏ హాల్ లో ప్రతినెల రెండవ శనివారం రోజున సర్వైకల్ క్యాన్సర్ నివారణ వ్యాక్సిన్ ను అందించే విధంగా చర్యలు చేపట్టామని జగిత్యాల ప్రజలు దాన్ని వినియోగించుకోవాలని కోరారు. జగిత్యాల పట్టణ ప్రజల చైతన్యంతో ఈరోజు జరిగిన వ్యాక్సినేషన్ లో 46 మంది బాలికలు మహిళలు వ్యాక్సినేషన్ చేసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఐ ఎం ఏ కోశాధికారి కోశాధికారి డాక్టర్ కోటగిరి సుధీర్ కుమార్, డాక్టర్ వోడ్నాల రజిత, డాక్టర్ పద్మ రాథోడ్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్దే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

**- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు , న్యాయవాది కనకం వంశీ కిరణ్**

**సూర్య కొత్తపల్లి.**



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో అనేక రకాల సంక్షేమ కార్యక్రమాలు అద్భుతంగా నిర్వహిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు న్యాయవాది కనకం వంశీ కిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో అనవసరమైన వ్యాఖ్యలు చేస్తూ , ప్రతిపక్షాలు చిల్లర మాటలతో అభాస పాలవుతున్నారని నికార్సైన అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ నిరంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముందుకు సాగుతుందని ప్రజలు ప్రతిపక్షాల చిల్లర మల్లర మాటలను పట్టించుకోవద్దని తెలిపారు.సంక్షేమానికి చిరునామా కాంగ్రెస్ పార్టీ అని పేర్కొన్నారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల నాయకులు ఉన్నారు.

## పలు కార్యక్రమాల్లో కాంగ్రెస్ ఇంచార్జి ప్రణవ్ బాబు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు శనివారం హుజురాబాద్ లోని పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇటీవల ఉద్యోగ పదవి విరమణ పొందిన కటుకూరి మల్లారెడ్డిని కలిసి ఘనంగా సన్మానించారు. ఉద్యోగ జీవితంలో చక్కగా విధులు నిర్వహించిన ఆయనను అభినందించారు. అనంతరం బోర్నపల్లి రోడ్ లో గల షాదీ ఖానా ను సందర్శించారు. ఈ సందర్భంగా జామే మసీద్ ఈద్గా కబరస్తాన్ మేనేజ్ మెంట్ కమిటి అధ్యక్షులు ఎండి. ముజాహిద్ హుస్సేన్ ప్రణవ్ బాబుకు స్వాగతం పలికి షాదీ ఖానా పరిస్థితిని వివరించారు. షాది ఖానా అభివృద్ధికి కృషి చేయాలని కోరగా షాది ఖానా మౌళిక వసతుల కల్పన కోసం తన వంతు కృషి చేస్తానని ప్రణవ్ బాబు హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలు యేముల పుష్పలత జన్మదిన వేడుకల్లో ఆయన పాల్గొని ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో ఆయన మాట్లాడారు. పార్టీ అభివృద్ధి కోసం రాబోయే ఎన్నికల్లో విజయం సాధించడం కోసం ప్రతి ఒక్కరూ శక్తివంచన లేకుండా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రణవ్ బాబు వెంట పట్టణ అధ్యక్షులు మేకల తిరుపతి, అధికార ప్రతినిధి సొల్లు బాబు, వడ్లూరి విజయ్ కుమార్, ఆలేటి సుశీల, సొల్లు దశరథం, సందమల్ల బాబు, ఖాలిద్ హుస్సేన్, ఉప్పు శ్రీనివాస్, కిరణ్ రెడ్డి, ఎర్ర రవీందర్, మిడిదొడ్డి శ్రీనివాస్, కల్పన, కేఆర్ బిక్షపతి, అప్సర్, ముస్లిం నాయకులు హబీబ్, సాధిక్, అంజాత్, హర్షిత్, ఇర్ఫాన్, సలీం, మీర్జా ఇమ్రాన్, ఎస్.కె. ఫహీమ్, సోయల్, భాష తదితరులు పాల్గొన్నారు.

## పలువురు రిటైర్డ్ ఉద్యోగులకు సన్మానం

**సూర్య, హుజురాబాద్**



ఇటీవల పదవి విరమణ పొందిన పలువురు రిటైర్డ్ ఉద్యోగులకు శనివారం హుజురాబాద్ పట్టణ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో వాకర్స్ ఘనంగా సన్మానించారు. వార్డెన్ శివారెడ్డి, ఏఈ బెదరకోట శ్రీనివాస్, ఉపాధ్యాయులు భారత ప్రభాకర్, పెద్దిపేట రమేష్, చంద్రసేన, సొల్లు సారయ్య, లైఫ్ టైం అచ్చీవ్ అవార్డు పొందిన వేల్పుల రత్నం లను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరే షన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు తాళ్లపల్లి శ్రీనివాస్, భీమగోని సురేష్, వాకర్స్ అధ్యక్షులు కే. హరి ప్రసాద్, ఉపాధ్యక్షులు ఎం. యాదగిరి, ప్రధాన కార్యదర్శి ఎండి. మతిన్, కోశాధికారి సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, పాక సతీష్, ఈశ్వర్ రెడ్డి, కొన్ని రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఆమోదం చరిత్రాత్మక నిర్ణయం

**- డిసిసి అధికార ప్రతినిధి గాదం స్వామి యాదవ్**

**సూర్య కొత్తపల్లి**



తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు కల్పిస్తూ ఆర్డినెన్స్ జారీ చేయడానికి రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలపడం చారత్రాత్మక నిర్ణయమని డిసిసి జిల్లా అధికార ప్రతినిధి గాదం స్వామి యాదవ్ అన్నారు.కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేబినెట్ సమావేశంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళతామని ప్రభుత్వం ప్రకటించడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఇందుకోసం 2018లో తెచ్చిన చట్టాన్ని సవరించాలని దేశంలో నే కుల గణన చేపట్టి విజయవంతం చేసుకొని తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పలువురికి ఆదర్శంగా నిలిచిండని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## రామగిరి లో తగ్గిన రెండు ఎంపిటిసి స్థానాలు

**-11 స్థానాలకే పరిమితం**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం లో రెండు ఎంపిటిసి స్థానాలు తగ్గాయి. ఈ మేరకు శనివారం రామగిరి మండల పరిషత్ కార్యాలయం లో ఎంపీటీసీ స్థానాలకు సంబంధించిన ఫైనల్ పబ్లికేషన్ ను ఎంపిడివో బద్రి శైలజ రాణి, ఎంపీవో దేవరకొండ ఉమేష్ లు నోటీసు బోర్డు లో అంటించారు. అదే విధంగా రత్నాపూర్ ఎంపిటిసి స్థానంలో (3154 జనాభా), పన్నూర్-1 లో 3275, పన్నూర్-2 లో 3054, పన్నూర్-3లో 3000, సుందిళ్ల లో (సుందిళ్ల, ముస్త్యాల) 4825, జల్లారంలో (జల్లారం, చందనాపూర్, పెద్దంపేట) 5356, కలవచర్ల లో (కల్వచెర్ల, లొంకకేసారం) 5683, బేగంపేట లో (బేగంపేట, నవాబ్ పేట) 4751, నాగేపల్లి లో 2399, లద్నాపూర్ లో (లద్నాపూర్, ఆదివారంపేట) 3555 జనాభా, బుధవారం పేట లో (బుధవారంపేట, రాజాపూర్) 2459 జనాభా తో ఎంపీటీసీ స్థానాలు కేటాయించారు. రామగిరి మండలం లో మొత్తం 11 ఎంపీటీసీ స్థానాలకు 2011వ సంవత్సరం జనాభా ప్రకారం 41,511 జనాభా ఉందని అధికారులు నిర్ధారించారు. రామగిరి మండలంలో వెంకట్రావుపల్లి రామగుండం మున్సిపాలిటీ లో కలవడంతో ఎంపిటిసి స్థానాన్ని, పెద్దంపేట గ్రామాన్ని సింగరేణి తీసుకోవడంతో ఇక్కడ ఎంపీటీసీ స్థానాన్ని తొలగించారు.

## బిజెపి గూటికి కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్ అను మల్ల చంద్రమౌళి

**సూర్య కొత్తపల్లి.**




కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్, ప్రముఖ సామాజిక సేవకులు అను మల్ల చంద్రమౌళి సొంత గూటికి బీజేపీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు బిజెపి రాష్ట్ర నాయకులు వాసాల రమేష్ కండువా కప్పి ఆహ్వానించారు. బిజెపిలో చేరిన తర్వాత అను మల్ల చంద్రమౌళి మాట్లాడుతూ బీజేపీ పార్టీ బలోపేతానికి గతంలో అనేక రకాలుగా కృషి చేశానని భవిష్యత్తులో కూడా పెద్ద ఎత్తున అధికారం తీసుకురావడం ఏ లక్ష్యంగా నిరంతరం పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బిజెపి జిల్లా పట్టణ నాయకులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

**సూర్య - కథలాపూర్**



మండలంలోని తక్కల్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పోచంపల్లి ప్రేమ్ ను శనివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజీమ్ లు పరామర్శించారు.ప్రేమ్ కుమార్ తండ్రి పోచంపల్లి రాజం రెండు రోజుల క్రితం మరణించారు.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి ఓదార్చారు.ఈ సందర్భంగా బిసి సెల్ మండల అధ్యక్షుడు అల్లకొండ లింగం గౌడ్, ఏ ఎం సి డైరెక్టర్ విజయ్,గ్రామ శాఖ అధ్యక్షుడు దమ్మ తిరుపతి రెడ్డి, సాయాబు, రాజ గంగారాం తదితరులు ఉన్నారు.

# మృతుని కుటుంబ సభ్యులను పరామర్శ

## - సిపిఐ జాతీయ నేత మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలో సీపీఐ సీనియర్ నాయకులు,మాజీ ఎంపీపీ వేముల వెంకట్రాజం ఇటీవల మృతి చెందడంతో శనివారం ఆయన కుటుంబ సభ్యులను సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పరామర్శించారు. గాగిరెడ్డిపల్లె, బొమ్మనపల్లి,రేకొండ గ్రామాలలో మృతి చెందిన దొంతరవేన చినగట్టయ్య,రేకొండ కు చెందిన తమ్మిశెట్టి రాములు,బొమ్మనపల్లి కి చెందిన గంప వీరన్న,మామిడి అజయ్ కుటుంబాలను సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రి వెంకటస్వామి, జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ తో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీకి బలమైన కేంద్రం ఇందుర్తి గ్రామం అని అలాంటి గ్రామంలో బలహీన వర్గాల కుటుంబంలో జన్మించిన వెంకట్రాజం మొదటి నుంచి సీపీఐ పార్టీలో పనిచేశాడని,ఎంత ఎదిగినా ఒదిగి ఉంటూ అందరి మన్ననలు పొందారని,ఇందుర్తి గ్రామంలో ముస్కు రాజిరెడ్డి, కూన ముత్యాలు, గునుకుల జనార్ధన్ లాంటి నాయకులు పార్టీ కోసం ఎంతో త్యాగం చేశారని,వారి త్యాగాల స్ఫూర్తితో వెంకట్రాజం కుటుంబ పోషణకు వ్యాపారం చేసుకుంటూ సిపిఐ బలోపేతం కోసం తన శక్తి వంచన లేకుండా కృషి చేశారని ,ఇందుర్తి గ్రామంలో ఉప సర్పంచ్ గా,సర్పంచ్ గా,ఎంపీటీసీగా గెలుపొంది ప్రజలకు సేవలం దించాలని,నేను ఎమ్మెల్యే గా గెలిచిన తర్వాత చిగురుమామిడి ఎంపీపీగా కొంత కాలం పనిచేశారని,ఎంతో మంచి మనస్తత్వం కలిగిన వ్యక్తిగా,అందరి హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించుకున్నాడని ఆయన సేవలు చిరస్మరణీయమని,అమరవీరుల త్యాగాలు లేకుండా కమ్యూనిస్టు పార్టీ లేదని,పార్టీ వందేళ్ళ ఉత్సవాలు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నామని, లక్షలాది మంది అమరులను స్మరించుకుం టున్నామని వెంకట్రాజం లాంటి గొప్ప నాయకుణ్ణి కోల్పోవడం సిపిఐ కి తీరని లోటని ఆయన ఆశయాలను,లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లేందుకు నేటి తరం కమ్యూనిస్టు పార్టీ నేతలు ముందుకు రావాలని వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రి వెంకటస్వామి,జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్,జిల్లా కార్యవర్గ సభ్యులు మాజీ జడ్పీటీసీ అందె స్వామి,గూడెం లక్ష్మీ,మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి,సహాయ కార్యదర్శి బూడిద సదాశివ జిల్లా కౌన్సిల్ సభ్యులు అందె చిన్న స్వామి,కాంతాల శ్రీనివాస్ రెడ్డి, తేరాల సత్యనారాయణ,బోయిని సర్దార్ వల్లభాయ్ పటేల్,వివిధ గ్రామాల శాఖ కార్యదర్శులు ఎం.డి.ఉస్మాన్ పాషా,ఇల్లందుల రాజయ్య,మంద ఎల్లయ్య,ఎలగందుల రాజయ్య,నీల వెంకన్న తదితరులు ఉన్నారు.

## శవపేటిక రిఫ్రిజిరేటర్ వితరణ

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం నాగారం గ్రామానికి శవపేటిక రిఫ్రిజిరేటర్ ను మాజీ జడ్పీటీసీ చెన్నమనేని శ్రీకుమార్ శనివారం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... గ్రామానికి సేవ చేయాలనే సంకల్పం లో భాగంగా తన తల్లి చెన్నమనేని పద్మావతి,వదిన చెన్నమనేని రమాదేవి జ్ఞాపకార్థం గా శవాపేటిక రిఫ్రీజీరేటర్ ను అన్ని కులసంఘుల ఆధ్వర్యంలో అందజేయడం జరిగిందన్నారు,భవిష్యత్తులో గ్రామానికి అవసరమైన ఇతర సేవా కార్యక్రమాల్లో కూడా భాగస్వామి కావాలన్నదే నా ఆశయమని పేర్కొన్నారు. అనంతరం గ్రామస్తులు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, వివిధ కుల సంఘాల పెద్దలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## సెస్ అధికారుల నిర్లక్ష్యం

### -24మంది వ్యవసాయ కూలీలకు తృటిలో తప్పిన ప్రమాదం

**సూర్య కోనరావుపేట:**

కోనరావుపేట మండలం కనగర్తిలో సెస్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా 24 మంది వ్యవసాయ కూలీలకు తృటిలో ప్రాణాపాయం తప్పింది. కనగర్తి గ్రామంలో 24 మంది వ్యవసాయ కూలీలువరినాట్లకు వెళ్లి ఇంటికి తిరిగి ఆటోలో ఎక్కి వస్తుండగా ఆటో కు ఉన్న పైపు కిందికి ఉన్న విద్యుత్ మేయిన్ వైర్లకు తగలడంతో అందులో ఉన్న 24మందికి విద్యుత్ షాక్ తగిలింది. వీరిలో నలుగురికి కొంచెం ఎక్కువగా షాక్ తగిలింది. డ్రైవర్ ఆటోను వేగంగా ముందుకు తీసుకెళ్లడంతోప్రాణాపాయం తప్పింది. ఇదిలా ఉండగా కనగర్తి, మల్కపేట రహదారిలోవిద్యుత్ తీగలు కిందికి ఉన్నాయని గత రెండేళ్లుగా ఏఈకి చెబుతూనే ఉన్నారు. అధికారులు విద్యుత్ తీగలను సరిచేయడంలో రెండేళ్లనుంచి నిర్లక్ష్యం చేస్తున్నారు. సెస్ అధికారుల నిర్లక్ష్యం కూలీల ప్రాణాలకు ముప్పు పొంచి ఉందని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యం వీడి విద్యుత్ తీగలను సరిచేయాలని కోరుతున్నారు.

## మహిళ మృతికి కారకుడైన వ్యక్తి రిమాండ్ తరలింపు

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం మద్దిమల గ్రామానికి చెందిన మహిళ మృతికి కారకుడైన వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్ తరలించినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. మద్దిమల గ్రామానికి చెందిన అంగన్వాడి టీచర్ మాజోజు స్వరూప సోమ వారం ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా అదుపుతప్పి కింద పడిపోయి చికిత్స పొందు మృతి చెందింది. ఆమె మృతికి కారకుడు అయినటువంటి నరేష్‌ను రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించినందుకు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేక...


**సూర్య వీర్నపల్లి**



కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్ వీర్నపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించినందుకు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏం సి చైర్మన్ రాముల నాయక్, ఎస్టీ సెల్ హరిలాల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు పని శివరామకృష్ణ ,కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు బొంగు తిరుపతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజు నాయక్, జోగుల కాంతయ్య, దేశరాజు కుమార్, రవి ,కాంగ్రెస్ పార్టీ మండల యూత్ ఉపాధ్యక్షుడు రాకేష్ గౌడ్, దేవనందం ,రాజం ,యూత్ నాయకులు కార్తీక్ ,తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సంస్థలో కాంట్రాక్ట్ కార్మికులకు భద్రత కరువు

**సూర్య సెంటినరీ కాలనీ**




సింగరేణి సంస్థలో పనిచేసే కాంట్రాక్టు కార్మికులకు భద్రత కరువు అయింది సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్(ఐఎన్టీయూసీ)ఆర్జీ-3 వైస్ ప్రెసిడెంట్ ఉడుత శంకర్ యాదవ్ అన్నారు. ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1 ప్రాజెక్ట్ లోని సిహెచ్ పి లో కాంట్రాక్టర్ కె.కొమురయ్య రెండు నెలల క్రితం చనిపోవడం జరిగిందని, ఆ కాంట్రాక్టర్ వద్ద పనిచేసే కాంట్రాక్టు కార్మికులకి రెండు నెలలుగా జీతాలు చెల్లించకుండా ఆ కార్మికులని ఓసీపీ-1 ప్రాజెక్టు అధికారులు బెదిరింపులకు, భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. కనీస వేతనాలు చైర్మన్ జనక్ ప్రసాద్ చెప్పిన విధంగా కాంట్రాక్టు కార్మికులకు ఏరియా పర్సనల్ జిఎంలని లేక ఏదో ఒక అధికారిని కాంట్రాక్టు కార్మికుల యొక్క సమస్యలు పరిష్కరించడం కొరకు నియమించాలని కోరారు. తక్షణమే అధికారిని నియమించి కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తో సామాజిక న్యాయం...

### మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్..

### ..42 శాతం రిజర్వేషన్ పై సంబరాలు.

**సూర్య మెట్‌పల్లి:-**



కాంగ్రెస్ ప్రభుత్వం, పార్టీతో సామాజిక న్యాయం జరుగు తుందని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నాడని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వే షన్ ల పై టిపిసిసి డెలిగేట్ మెంబర్ కల్వ కుంట్ల సుజీత్ రావు ఆదేశాల మేరకు శనివారం పట్టణంలో మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. సామాజిక న్యాయంతోనే అభి వృద్ధి సాధ్యమని బలహీన వర్గాల హక్కుల కోసం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామ న్నారు. ఎన్నికల ప్రణాళికలో భాగంగా కామారెడ్డి డిక్లరేషన్ లో బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ తెర మీదకు తీసుకోవచ్చామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కుల గణన చేపట్టి రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా నిలిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఖుతుబోద్దీన్ పాషా,కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మారుతీ,కల్లెడ గంగాధర్,తోగిటి నాగరాజు,ఇప్పపల్లి గణేష్,మొగిలి రాజేందర్,బైండ్ల శ్రీకాంత్,ముద్దం ప్రశాంత్,కోరే రాజ్ కుమార్ కాంగ్రెస్ నాయకులు,కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధ సంఘ నాయకులు ఉన్నారు.

## క్రెడాయ్ జగిత్యాల అధ్యక్షులుగా అడువాల లక్ష్మణ్

**సూర్య జగిత్యాల ప్రతినిధి 03**



క్రెడాయ్ ( కాన్ఫెడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా) జగిత్యాల జిల్లా అధ్యక్షులుగా అడు వాల లక్ష్మణ్ ఎన్నికయ్యారు. జగిత్యాలలోనిసంగీత్ బ్యాంకెట్ హాల్‌లో శని వారం సమావేశమై 2025 - 27 కాలానికి చాప్టర్ ఎన్నికలు నిర్వహించారు. ఏకగ్రీవంగా జరిగిన ఈ ఎన్నికలో ప్రెసిడెంట్ గా అడువాల లక్ష్మణ్, చైర్మన్ గా బోగ వెంకటేశ్వర్లు, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ గా చల్లా గోవర్ధన్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్లుగా రంగు గోపాల్, దాసరి మహేందర్, దీకొండ లక్ష్మీపతి, మానాల పుల్లయ్య, కార్యదర్శి గా బుస ఉమాపతి, కోశాధికారి గా పాంపట్టి రవీందర్, సహాయ కార్యదర్శులు గాఅనంతుల శ్రీనాథ్, కాల్వ మధుకర్ రెడ్డికార్యవర్గ సభ్యులుగా గుంటుక గోపి, మ్యానపురి రవి, కస్తూరి గంగాధర్, మెరుగు సత్యనారాయణ ఎన్నికయ్యారు. తాజా మాజీ జగిత్యాల ప్రెసిడెంట్ గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్, కోటగిరి అరవింద్, పల్లెర్ల రాజు తదితర సభ్యులు కొత్తగా ఎన్నికైన వారికి అభినందనలు తెలిపారు.

## చెట్టుకు ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**సూర్య గంగాధర**




గంగాధర మండలం (పిట్టలపల్లి ) వెంకంపల్లి గ్రామానికి చెందిన పిట్టల రవి (50) అనే వ్యక్తి ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసుల వివరాల ప్రకారం పిట్టల రవి పని నిమిత్తం 30 సంవత్సరాలు సౌదీ దేశంలో పని చేసి...8 నెలల క్రితం ఇంటి దగ్గర వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తుండగా... అతడి కొడుకు పిట్టల శ్రీకాంత్, కోడలు మానస పిట్టల రవి సౌదీ నుంచి వచ్చిన మరుసటి రోజు నుంచి వ్యవసాయ భూమిని వారి కి రిజిస్ట్రేషన్ చేయాలని శారీరకంగా, మానసికంగా హింసించి నట్లు పేర్కొన్నారు. ఈనెల 11 న భూమి వారి పేరిట రిజిస్ట్రేషన్ చేసి, ఇల్లు కట్టుకోవడానికి డబ్బులు తేవాలని, దుర్భాషాలడుతూ, చెయ్యి చేసుకోగా విసిగి పోయాడు...అయితే శనివారం ఆత్మహత్య కు పాల్పడ్డట్లు తెలిపారు. భార్యకు పొలం దగ్గరికి వెళ్లివస్తా అని చెప్పాడు... ఎంతసేపటి భర్త ఇంటికి రాకపోయే సరికి కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా వ్యవసాయ పొలం దగ్గర చూసే సరికి దగ్గర ఉన్న చింత చెట్టుకు ఉరివేసుకున్నట్లు గుర్తించి నట్లు తెలిపారు. భార్య జమున ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వంశీ కృష్ణ తెలిపారు.

## టియుడబ్ల్యూజే ఐజేయు జగిత్యాల జిల్లా నూతన కమిటీని సన్మానించిన భారత్ సురక్ష సమితి నాయకులు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏసిఎస్ రాజు ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన టియుడబ్ల్యూజే ఐజేయు జగిత్యాల జిల్లా నూతన కమిటీని జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో శనివారం సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అధ్యక్షులు అధ్యక్షుడు చీటీ శ్రీనివాస్ రావు, ప్రధాన కార్యదర్శి బేజ్జంకి సంపూర్ణ చారి, కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్, జిల్లా ఉపాధ్యక్షులు హైదర్ అలీ, సహాయ కార్యదర్శి గుర్రం చంద్ర శేఖర్, చింత నరేష్, ఈసి మెంబర్ మనోజ్, లతోపాటు



సభ్యులందరినీ శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మి, పుప్పాల సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశీనాదం, బొనగిరి దేవయ్య, జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్, జిల్లా ఉపాధ్యక్షులు వేముల పోచమల్లు, నారెందుల శ్రీనివాస్ , వేముల దేవరజం, మాజీ కౌన్సిలర్ బందారి మల్లికార్జున్, సంగం గంగాధర్, గదాసు భూమయ్య, మ్యనా సుధాకర్, ఎదమల వెంకట్ రెడ్డి,తుఊకి అంజన్న, శీల గంగారాం, లవంగం గంగాధర్, రాపర్తి రవి,వీరన్న , బోందుకురి శ్రీనివాస్, కొక్కుల ఆంజనేయులు, శీలా గంగారాం, బోగ దేవాన్న, బండి సత్యనారాయన, గద్దల సుఘునకర్, కట్ట రామకృష్ణ, పరంకశం రవీందర్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## బీసీల సామాజిక న్యాయంపై మాట్లాడే నైతిక హక్కు బిజెపికి లేదు

**- కేకే మహేందర్ రెడ్డి**

**సూర్య సిరిసిల్ల టౌన్**



రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తుంటే బిజెపి మాత్రం సామాజిక అన్యాయం జరిగిందని మాట్లాడడం సిగ్గుచేటని, బిజెపి అధ్యక్ష పదవి ఓసికి ఇవ్వడమేనా సామాజిక న్యాయమని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి అన్నారు.సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందని రేవంత్ రెడ్డి నాయకత్వంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం 42% రిజర్వేషన్ తీసుకువస్తుంటే బిజెపి పార్టీ జీర్ణించుకోలేకపోతుందని అన్నారు.బిజెపి కేంద్ర మంత్రి బండి సంజయ్ సామాజిక అన్యాయం జరిగిందని గొంతు చించుకుంటున్నాడని మరి సామాజిక న్యాయం అంటే బిజెపి రాష్ట్ర అధ్యక్షుని గా ఓసిని నియమించడమేనా అని ప్రశ్నించారు. బీసీల సామాజిక న్యాయంపై మాట్లాడే నైతిక హక్కు బిఆర్ఎస్,బిజెపిలకు లేదన్నారు. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ నాయకత్వంలో ఎస్సీ,బీసీ రిజర్వేషన్ దేశ చరిత్ర లో ఏ రాష్ట్రంలో జరగలేదని కేవలం తెలంగాణలో ని రేవంత్ రెడ్డి నాయకత్వంలో జరిగిందన్నారు.ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు,మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప,యెల్ల లక్ష్మీనారాయణ, కత్తెర దేవదాస్,గోలి వెంకటరమణ,కల్లూరి చందన, గోనె శరణ్య,తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధార్థ పాఠశాలలో ఘనంగా కూల్ లీడర్స్ ప్రమాణస్వీకారం

**సూర్య కొత్తపల్లి/ కరీంనగర్ రూరల్**




కరీంనగర్ సిద్ధార్థ విద్యాసంస్థల యందు స్కూల్ లీడర్స్ ప్రమాణ స్వీకార మహోత్సవ వేడుకలు భగత్ నగర్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి , డైరెక్టర్ శ్రీమతి స్వప్న శ్రీపాల్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఆరంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలోని ధోని టీమ్, మెస్సీ టీమ్, ధ్యాన్ చంద్ టీమ్, విశ్వనాథన్ ఆనంద్ టీములకు చెందిన విద్యార్థులు కవాతు చేస్తూ అతిథులకు గౌరవ వందనం చేసారు. స్కూల్ లీడర్స్ ఎంపికైనటువంటి స్కూల్ క్యాప్టన్, స్పోర్ట్ క్యాప్టన్ టీమ్ క్యాప్టన్ విద్యార్థులు ప్రమాణ స్వీకారం చేసారు. అనంతరం సిద్ధార్థ పాఠశాల ఫౌండర్ శ్రీ దాసరి నర్సింహారెడ్డి గారి జ్ఞాపకార్థం డి.ఎన్.ఆర్. స్కాలర్షిప్ పేరుతో గత సంవత్సరం అకాడమిక్ లో అత్యున్నత ప్రతిభకనబరిచిన విద్యార్థులందరికీ రూ? 10,000 చొప్పున నగదు పారితోషికం మరియు అకాడమిక్ ఎక్సలెన్స్ బ్యాడ్జ్ లను ప్రదానం చేసారు. విద్యార్థులందరినీ ఆయన అభినందిస్తూ నేటి సమాజంలో విద్యార్థులకు చదువుతోపాటు బాధ్యతల పట్ల కూడా అవగాహన కలిగి అన్నిరంగాలలో ముందుండాలని, పాఠశాల లీడర్స్ ప్రతీ విభాగంలో మిగతా విద్యార్థులందరికీ ఆదర్శంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి , డైరెక్టర్ శ్రీమతి స్వప్న , ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బిసి రిజర్వేషన్ బిల్లు క్యాబినెట్ లో ఆమోదం పొందడం చారిత్రాత్మకం

**సూర్య, వీణవంక**



గురువారం జరిగిన తెలంగాణ క్యాబినెట్ సమావేశంలో బిసి బిల్లుకు 42 శాతం మద్దతుగా తీర్మానం చేయడాన్ని వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఎండి. సాహెబ్ హుస్సేన్ లు స్వాగతించి హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వీణవంక మండల కేంద్రంలో బాణాసంచా కాలుస్తూ మిఠాయిలు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రా త్మక నిర్ణయం తీసుకుందని, ఎన్నికల ముందు ఏఐసిసి మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ ఇచ్చిన మాట కాంగ్రెస్ ప్రభుత్వం బిసి లకు 42 శాతం అమలు చేస్తుందని, బిసి అభివృద్ధికి, వారి సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి ఉందని అన్నారు. ఈ బిల్లుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి వర్గానికి, పీసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, నియోజ కవర్గం ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబుకు వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయాలతో రాజకీయ, విద్య, ఉద్యోగాల్లో మంచి అవకాశాలు లభిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్ర భగవాన్ రెడ్డి, గంగాడి రాజి రెడ్డి, గంగాడి తిరుపతి రెడ్డి, ధర్మకర్త జున్ను తుల మధుకర్, రెడ్డి చదువు జైపాల్ రెడ్డి, ఈదునూరి పైడి కుమార్, పంజాల సతీష్, బిక్షపతి, ఒరెం శ్రీనివాస్, మునిపట్ల శశిధర్ రెడ్డి, మోటం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విజిలెన్స్ డివైపిఎం గా గుర్రం శ్రీహరి

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 డివిజన్ జీఎం కార్యాలయంలో పనిచేస్తున్న డివైపిఎం గుర్రం శ్రీహరి శనివారం బదిలీ అయ్యారు. ఈయనను జైపూర్ ప్లాంట్ లోని విజిలెన్స్ కార్యాలయంలోని డివైపిఎం గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఆర్జీ-3 లో పనిచేస్తున్న ఆయన అనతికాలంలో మంచి పేరు సాధించారు.

## 17వ తేదీన సిపిఐ పెద్దపల్లి జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**-సిపిఐ పూర్వ జిల్లా కార్యదర్శి గౌతం గోవర్ధన్**




**సూర్య, సెంటినరీ కాలనీ**

పెద్దపల్లి జిల్లాలో ఈ నెల 17వ తేదీన భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ) జిల్లా మహాసభలు జిల్లా కేంద్రంలోని ఎన్.ఎస్ గార్డెన్ లో జరుగుతాయని సిపిఐ పూర్వ జిల్లా కార్యదర్శి గౌతం గోవర్ధన్ తెలిపారు. శనివారం రామగిరి మండల సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ సిపిఐ పార్టీ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశ వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పార్టీ మహాసభలు నిర్వహించి నూతన నాయకత్వాన్ని ఎన్నుకుని భవిష్యత్తు పోరాట కార్యక్రమాలు చేపడతామని ఆయన పేర్కొన్నారు. ఈ నెల 17న జరిగే జిల్లా మహాసభల్లో రామగిరి మండల సిపిఐ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ మహాసభ లో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. రామగిరి మండల సిపిఐ కార్యదర్శి జూపాక రాంచందర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి వై.వి.రావు, నాయకులు తిరుపతి, భూమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి బీసీలమంతా రుణపడి ఉంటాం

**- యువజన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు- ఏనుగుల ప్రశాంత్ కుమార్**

**సూర్య బోయినపల్లి.**

దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా బీసీలకు 42 శాతం రాజకీయ ఉద్యోగ రంగాలలో రిజర్వే షన్లు కల్పించినందుకు బీసీలమంతా కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటామని ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ అధినాయకుడు రాహుల్ గాంధీ,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం , కాంగ్రెస్ ప్రభుత్వం మాట నెరవేర్చుకున్నార న్నారు,బీసీల హృదయాల్లో చిరస్థాయిగా వారి స్థానం ఉంటుందన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలందరూ మూకుమ్మడిగా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఘన విజయం అందించాల న్నారు.32 శాతం ఉన్న బీసీ రిజర్వేషన్లను 23 శాతానికి తగ్గించి బీసీల నడ్డి విరిచిన బీ.ఆర్.ఎస్ పార్టీని పాతాళంలోకి తొక్కాలన్నారు.బీజేపీ పార్టీ బీసీల ను కేవలం ఓట్లు వేసే యంత్రాలుగా చూసి కేంద్రంలో గద్దెనెక్కి బీసీలపై కపట ప్రేమ చూపిస్తుందని ఆరోపించారు.దమ్ముంటే దేశవ్యాప్తంగా బీసీ రిజర్వేషన్లను అమలు చేసి చూపించాలని డిమాండ్ చేసారు.

## ఎంపీపీఎస్ పాఠశాలకు ఎస్డీఎఫ్ నిధుల మంజూరు చేసిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు

**సూర్య కోరుట్ల రూరల్**

మండలంలోని ధర్మారం గ్రామం లో గల ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి పనుల కోసం స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ నుండి 3 లక్షల రూపాయల నిధులను మంజూరు చేసినట్లు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థులకు కావలసిన అన్ని సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందని కావున ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు అలాగే విద్యార్థుల సౌకర్యార్థం మధ్యాహ్న భోజనం ఉచిత పాఠ్య పుస్తకాల యూనిఫాంల పంపిణీ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందన్నారు కావున విద్యార్థులు ప్రభుత్వ అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా చిలుముల రాకేష్ జన్మదిన వేడుకలు

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**

తెలంగాణ ఉద్యమ నాయకుడు చిలుముల రాకేష్ జన్మదిన వేడుకలను మేడుదుల రాజకుమార్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజకుమార్ మాట్లాడుతూ రాకేష్ తెలంగాణ కోసం కేసీఆర్, కేటీఆర్ తో కలిసి ప్రజల కోసం, ఉద్యమ సందర్భంలో ఎన్నో కేసులు కాగా జైలుకెళ్ళిన సందర్భాలు ఎన్నో ఉన్నాయన్నారు. కెసిఆర్ నాయకత్వంలో టీఎస్ టీఎస్ చైర్మన్ గా పనిచేసిన రాకేష్ కేటీఆర్ నాయకత్వం లోనే నిత్యం పనిచేస్తున్న రాకేష్ రాబోయే కాలంలో బీసీ నాయకత్వంలో ప్రజా క్షేత్రంలో మరెన్నో పదవులు రావాలని దేవున్ని ఆశిస్తూ కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ మండల నాయకులు, యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల పరామర్శ

**సూర్య - కథలాపూర్**

మండలంలోని దూలూరు గ్రామం లో శనివారం బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు మల్యాల మారుతి మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు. దీనవేని మురళి తల్లి ఇటీవల అనారోగ్యంతో చెందారు.